


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 223 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ ) | ప్రచురణ : విశాఖపట్నం శనివారం 18 ఏప్రిల్ 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :223 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM SAT 18 APRIL 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## యూరప్ పర్యటనకు జగన్‌కు గ్రీన్ సిగ్నల్

### 25 రోజుల విదేశీ యాత్రకు సీబీఐ కోర్టు అనుమతి

- యూకేతో పాటు యూరప్ దేశాల్లో పర్యటించనున్న జగన్
- కుటుంబంతో కలిసి 25 రోజుల పాటు విదేశీ పర్యటన
- పర్యటన వివరాలు, కాంటాక్ట్ నెంబర్లు సీబీఐకి ఇవ్వాలని కోర్టు ఆదేశం



పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత జగన్ మరోసారి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. తన కుటుంబ సభ్యులతో కలిసి యూకేతో పాటు యూరప్‌లోని పలు దేశాలను సందర్శించేందుకు అనుమతి కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం సానుకూలంగా స్పందించింది. ఈ నెల 20వ తేదీ నుంచి మే 15వ తేదీ వరకు, అంటే మొత్తం 25 రోజుల పాటు విదేశాల్లో గడిపేందుకు

మిగతా 2లో



## మహిళా బిల్లుకు టీడీపీ సంపూర్ణ మద్దతు

### ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

- చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగడం అనేది కేవలం ఒక బిల్లు కాదన్న లావు
- కోట్లాది మంది మహిళల ఆకాంక్షలకు దక్కిన గౌరవమని వ్యాఖ్య
- డీలిమిటేషన్ వల్ల రాష్ట్రాల మధ్య ప్రాతినిధ్య నిష్పత్తిలో మార్పు ఉండబోదన్న లావు

పెన్ పవర్ డెస్క్:దేశాభివృద్ధిలో సగభాగంగా ఉన్న మహిళల చిరకాల స్వప్నం నెరవేరబోతోందని టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లుపై

మిగతా 2లో

## మహిళా బిల్లును వ్యతిరేకించి ఏం సాధించారు?

- మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును వ్యతిరేకించిన పార్టీలపై జగన్ విమర్శలు
- ఈ పరిణామంతో మహిళలకు, దక్షిణ రాష్ట్రాలకు న్యాయం జరగలేదని వ్యాఖ్య
- 2026 జనాభా లెక్కలతో డీలిమిటేషన్ చేస్తే దక్షిణాదికి నష్టమని ఆందోళన
- కుటుంబ నియంత్రణ పాటించినందుకు శిక్ష అనుభవించాల్సి వస్తోందని పోస్ట్



పెన్ పవర్ డెస్క్:మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లును పార్లమెంటులో వ్యతిరేకించిన పార్టీలు తాము ఏం సాధించాయో ఆత్మపరిశీలన చేసుకోవాలని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తెలిపారు. ఈ బిల్లు ఆమోదం పొందకపోవడం వల్ల మహిళలకు, దక్షిణ భారత రాష్ట్రాలకు ఏకకాలంలో అన్యాయం జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. లోక్‌సభలో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు, 2026కు మూడింట రెండొంతుల మెజారిటీ లభించని నేపథ్యంలో జగన్ ఎక్స్ వేదికగా స్పందించారు. 2026 జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) చేపడితే దక్షిణ రాష్ట్రాల పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా ఆత్మపరిశీలన చేసుకోవాలి. అసలు వాళ్లు ఏం సాధించారు? వాస్తవ పరిస్థితి చూస్తే, దక్షిణాది రాష్ట్రాల సంఖ్యాబలం (సీట్లు) తగ్గిపోతుంది, మరోవైపు మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా వాయిదా పడింది. దీనివల్ల దక్షిణాదికి న్యాయం జరగలేదు, మహిళలకూ న్యాయం అందలేదు. ఒకవేళ 2026లో జనాభా లెక్కలు తీస్తే, దక్షిణాది పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుంది. కుటుంబ నియంత్రణ విషయంలో ఎంతో క్రమశిక్షణతో వ్యవహరించినందుకు దక్షిణాది రాష్ట్రాలను మరింతగా శిక్షించినట్లు అవుతుంది. జనాభాను నియంత్రించిన పాపానికి మా ప్రాతినిధ్యాన్ని తగ్గించడం ఎంతవరకు సమంజసం? ఇది దక్షిణాదిపై చూపిస్తున్న వివక్ష కాదా? రాజకీయ పార్టీలు ఈ అన్యాయంపై ఎందుకు మౌనంగా ఉంటున్నాయో అర్థం కావడం లేదు" అని జగన్ ట్వీట్ చేశారు.

## మహిళా రిజర్వేషన్ పేరిట బీజేపీ మాయోపాయం పారలేదు:

- వీగిపోయింది డీలిమిటేషన్ బిల్లేనని, మహిళా బిల్లు కాదని వ్యాఖ్య
- విపక్షాలు మహిళా రిజర్వేషన్‌కు వ్యతిరేకం కాదని స్పష్టీకరణ
- 2023లో ఆమోదం పొందిన బిల్లును వెంటనే అమలు చేయాలని డిమాండ్
- 543 లోక్‌సభ స్థానాల్లో 33 శాతం కోటా వర్తింపజేయాలని సూచన

మిగతా 2లో






## క్షిపణి పరీక్షల కోసం ఒకేసారి 'నోటమ్' జారీ చేసిన భారత్, పాకిస్థాన్

- అరేబియా సముద్రంలో క్షిపణి ప్రయోగాలు చేపట్టనున్నట్లు వెల్లడి
- ఈ నెల 20 నుంచి 21 వరకు పాకిస్థాన్ నోటమ్ జారీ
- ఈ నెల 22 నుంచి 25 వరకు భారత్ నోటమ్ జారీ

మిగతా 2లో

## ఉప్పల్ మెట్రో రైలు స్టేషన్‌కు బాంబు బెదిరింపు

- మెట్రో స్టేషన్‌లో బాంబు పెట్టినట్లు ఫోన్ చేసిన గుర్తు తెలియని వ్యక్తి
- పోలీసులకు సమాచారం అందించిన మెట్రో సిబ్బంది
- తనిఖీలు నిర్వహించగా లభ్యం కాని అనుమానాస్పద వస్తువులు



మిగతా 2లో

## మీకు మహిళల ఉసురు తగులుతుంది

### విపక్షాలపై అమిత్ షా ఫైర్



- లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు తిరస్కరణ
- విపక్షాల వల్లే బిల్లు వీగిపోయిందని అమిత్ షా ఆరోపణ
- కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీలపై ఆగ్రహం
- ఓటింగ్‌లో బిల్లుకు అనుకూలంగా 298, వ్యతిరేకంగా 230 ఓట్లు

పెన్ పవర్ డెస్క్:మహిళా రిజర్వేషన్ బిల్లు లోక్‌సభలో వీగిపోవడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా విపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. భవిష్యత్ ఎన్నికల్లో మహిళల ఆగ్రహానికి గురికాక తప్పదని, వారి ఉసురు మీకు తగులుతుందని హెచ్చరించారు. బిల్లును తిరస్కరించడం మహిళలను అవమానించడమేనని ఆయన మండిపడ్డారు. బిల్లు వీగిపోయిన అనంతరం గెలిచామంటూ నినాదాలు చేయడం అత్యంత హేయమైన చర్య అని అమిత్ షా ఆగ్రహం

మిగతా 2లో

## మహిళా బిల్లుతో నవశకం..

### ఏపీలో మాత్రం 'రెడ్‌బుక్' రాజ్యమేలుతోంది: విడదల రజిని

- మహిళా శక్తితో భారత్‌ను ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టవచ్చన్న రజని
- మహిళల అభివృద్ధి కోసం సామాజికి సంస్కర్తలా ఆలోచించిన ఏకైక నాయకుడు జగన్ అని కితాబు
- కూటమి ప్రభుత్వంలో మహిళలపై దాడులు పెరిగిపోయాయని ఆరోపణ



పెన్ పవర్ డెస్క్:దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు కార్యరూపం దాల్చిన ఈరోజు దేశ చరిత్రలో ఒక గొప్ప రోజని వైసీపీ నేత, మాజీ మంత్రి విడదల రజని కొనియాడారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆమె, ఈ బిల్లుతో దేశ భవిష్యత్తు మారబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళా

మిగతా 2లో

## మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులకు బ్రేక్...

### లోక్ సభలో వీగిపోయిన రాజ్యాంగ సవరణ బిల్లు

- రాజ్యాంగ సవరణ బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు
- బిల్లుకు వ్యతిరేకంగా 230 ఓట్లు
- మూడింట రెండొంతుల మెజార్టీ రాకపోవడంతో వీగిపోయిన బిల్లు



పెన్ పవర్ డెస్క్: కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి లోక్‌సభలో ఊహించని, భారీ ఎదురుదెబ్బ తగిలింది. దేశవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ రేపిన రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు శుక్రవారం సభలో వీగిపోయింది. లోక్‌సభ స్థానాలను పెంచడంతో పాటు, చట్టసభల్లో మహిళలకు మూడింట ఒక వంతు రిజర్వేషన్లను 2029 నుంచి అమలు చేయాలని ప్రతిపాదించిన

మిగతా 2లో



## రాజ్యాంగంపై దాడిని అడ్డుకున్నాం

### కీలక బిల్లు ఓటమిపై రాహుల్ గాంధీ

- లోక్‌సభలో ప్రభుత్వానికి ఎదురుదెబ్బ.. మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు వీగిపోయింది
- బిల్లుకు అనుకూలంగా 298, వ్యతిరేకంగా 230 ఓట్లు.. మెజారిటీకి 60 ఓట్ల దూరంలో ఓటమి
- మహిళల పేరుతో రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రను అడ్డుకున్నామన్న రాహుల్ గాంధీ
- డెలిమిటేషన్‌తో రిజర్వేషన్లను ముడిపెట్టడాన్ని 'ఇండియా' కూటమి తీవ్రంగా వ్యతిరేకించింది

పెన్ పవర్ డెస్క్:కేంద్ర ప్రభుత్వానికి లోక్‌సభలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మహిళా రిజర్వేషన్ల చట్టానికి సవరణలు ప్రతిపాదిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026 వీగిపోయింది. శుక్రవారం సభలో జరిగిన ఓటింగ్‌లో బిల్లుకు మూడింట రెండొంతుల మెజారిటీ లభించకపోవడంతో ఓటమి పాలైంది. విపక్ష 'ఇండియా' కూటమి సభ్యులు ఐక్యంగా

మిగతా 2లో

## ప్రపంచ దేశాలకు ఇరాన్ శుభవార్త...

### హర్మూజ్ ను పూర్తిగా తెరిచామంటూ ప్రకటన

- హర్మూజ్ జలసంధిని వాణిజ్య నౌకల కోసం తెరిచినట్లు ప్రకటించిన ఇరాన్
- లెబనాన్‌లో కాల్పుల విరమణ కొనసాగినంత కాలం ఈ నిర్ణయం అమలు
- నిర్ణీత మార్గంలోనే నౌకలు ప్రయాణించాలని స్పష్టం చేసిన ఇరాన్
- ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చీ అధికారిక ప్రకటన

మిగతా 2లో



## చెవిరెడ్డి కుటుంబం అవినీతి, అక్రమాలపై పూర్తి వివరాలు బయటపెడతా

- చెవిరెడ్డి కుటుంబ అవినీతికి సంబంధించిన ఆధారాలు తన వద్ద ఉన్నాయన్న పులివర్తి నాని
- వారం రోజుల్లో సినిమా చూపిస్తా అంటూ వార్నింగ్
- చెవిరెడ్డి కొడుకు మోహిత్ రెడ్డివి పిల్ల చేష్టలని ఎద్దేవా
- జగన్‌ను కూడా మోసం చేసిన చరిత్ర ఆ కుటుంబానిదని విమర్శ

మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# డీలిమిటేషన్‌తో దేశ ఐక్యతకు భంగం!

కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీజేపీ అనుసరిస్తున్న పలు విధానాల వలన దేశ ఉత్తర దక్షిణ రాష్ట్రాల మధ్య దూరం రోజురోజుకూ పెరిగిపోతున్నది. ప్రధానంగా వస్తువులపై పన్ను సేకరణ మొత్తాలను ఒకే గొడుగుకిందికి తీసుకొచ్చిన జీఎస్టీ విధానం 101 రాజ్యాంగ సవరణ ద్వారా 2016 సంవత్సరం నుండి అమలులోకి వచ్చినది. ఇప్పటికే ఈ పన్ను సేకరణ మొత్తాలను వివిధ రాష్ట్రాలకు చేస్తున్న పంపిణీలో వ్యత్యాసాలు ఉన్నాయి.. దీంతో దక్షిణాది రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రమైన అసంతృప్తికి గురి అవుతున్నాయి. మరోవైపు నియోజకవర్గాల డీలిమిటేషన్ పునర్విభజనను 2011 జనాభా ప్రాతిపదికగా చేయడంతో పుండు మీద కారం చల్లినట్టు దేశ ఉత్తర, దక్షిణ రాష్ట్రాల మధ్య అగాథం ఏర్పడ డానికి కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించినట్టు అయింది. రాజ్యాంగంలోని 82 (170) ఆర్టికల్ చట్టం ద్వారా దేశంలో నియోజకవర్గాల డీలిమిటేషన్ ప్రక్రియ మొదటిసారి 1951 జనాభా గణాంకాల ఆధారంగా చేపట్టారు.. 1952లో 489 లోకసభ స్థానాలను ప్రకటించారు. రెండోసారి 1963లో 489 నుండి 522కు పెంచుతూ విభజన జరిగింది. ఇక మూడవ పర్యాయం 1973లో 522 నుండి 545 పార్లమెంటు సభ్యుల స్థానాలుగా పెరిగాయి. అధిక జనాభా కలిగిన రాష్ట్రాలు అధిక ప్రయోజనం పొందనున్నాయని, అలా పొందకుండా నిరోధించడానికి చట్ట సవరణ ద్వారా డీలిమి టేషన్ ప్రక్రియను నిలిపివేశారు.. తిరిగి 1986 ఆర్టికల్ 84 సవరణ ద్వారా నియోజకవర్గాల డీలిమిటేషన్ పునర్విభజన ప్రక్రియను 2026 వరకు వాయిదా వేశారు. కాబట్టి ఈ సంవత్సరం జనాభాను అనుసరించి నియోజకవర్గాల డీలి మిటేషన్ జరగబోతున్నది. ఈ నేపథ్యంలో దేశ ఉత్తర దక్షిణ రాష్ట్రాల మధ్య జనాభా ఉత్పత్తి వృద్ధి రేటులో గణనీయంగా హెచ్చు తగ్గులు చోటు చేసుకున్నాయి. ఈ కారణంగా ఏ క్షణంలోనైనా అసంతృప్తి భగ్గున మండడానికి సిద్ధంగా వుంది. 2026లో వివిధ రాష్ట్రాల జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగితే అగ్నికి ఆజ్యం పోసినట్టు అవుతుంది. ఈ వెలుగులో ప్రధాన కార్యకారణాలను పరిశీలించాల్సి ఉంది. అందులో ప్రధానమైనది రాష్ట్రాల మధ్య ఎఈఖీ (ఎనీబిజీశ్రీ టవతీబితిశ్రీతిబిఎ ఖీజీబివ) సంతాన ఉత్పత్తి వృద్ధి నిష్పత్తి క్రమాన్ని అవగతం చేసుకోవాలి.

అక్షరాస్యత ఉన్నత చదువులు, కుటుంబ సంక్షేమం అభివృద్ధి తద్వారా సమాజ వృద్ధి పెంపొందడం వలన దక్ష ణాదిలో జనాభా తగ్గిపోయినది. ప్రజలు వస్తు సేవలను వినియోగించుకోవడం ద్వారా అధిక వస్తు సేవల పన్నులు చెల్లిస్తున్నారు. ఇదే కాలంలో అటు ఉత్తర భారత రాష్ట్రాలలో నిర క్షరాస్యత, వెనుకబాటు మూలంగా అధిక జనాభా ఉంది. జనాభా నిష్పత్తి ఆధారంగా జీఎస్టీ సంపద పంపిణీలో అధిక నిధులను దేశ ఉత్తర రాష్ట్రాలు పొందుతున్నవి. జనాభా తక్కువ ఉన్న దక్షిణాది రాష్ట్రాలకు తక్కువ నిధుల పంపిణీ జరుగుతుంది. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం నిధుల పంపిణీలోనూ, నియోజకవర్గాల పునర్విభజనలోనూ వివక్ష కొనసాగడం తద్వారా రానున్న కాలంలో దక్షిణాది రాష్ట్రాలకు శాపంగా పరిణమించనున్నది. దక్షిణాదికి చెందిన ఆయా రాష్ట్రాలలోని అధికార, విపక్ష పార్టీలన్నీ తాత్కాలిక ప్రయోజనాలను పక్కనపెట్టి ఏకం కావలసిన తరుణం ఆసన్నమైనది. ఉత్తర భారతంలో విస్తరించిన బీజేపీ, దక్షిణాదిలో ఎలాగైనే సరే.. జండా ఎగరవేయాలని తహతహలాడుతున్నది. అందులో భాగంగానే ఎన్నికల సంఘం ద్వారా రాష్ట్రాలలో "సర్" అమలు పరుస్తున్నది. దీని ద్వారా ఎన్నికల సంఘం దేశంలో ముందు ఎప్పుడూ లేనంత తీవ్ర విమర్శలను వివిధ రాజకీయ పార్టీల నుంచి ఎదుర్కొంటున్నది. ప్రస్తుత రాజకీయ వాతావరణంలో దక్షిణాది రాష్ట్ర ప్రభుత్వాల పిల్లి మెడలో గంట ఎవరు కడతారో..? ఎదిరి చూడవలసి ఉన్నది. ఇప్పటికే ఆయా రాష్ట్రాల లోకసభ స్థానాలు మొత్తం 850 వరకు పెరగనున్నాయని తెలుస్తున్నది. అంటే రాష్ట్రాలలో గణనీయంగా లోకసభ స్థానాలు పెరగనున్నాయి. దక్షిణాది రాష్ట్రాలలో కొద్దో గొప్పో పెరుగనున్నాయి.. ఈ పరిస్థితులను రాజకీయ పార్టీలు రానున్న ఎన్నికలలో తమ ప్రధాన అస్త్రంగా ఉపయోగించుకోవడానికి, ఇప్పటినుండే కారాలు, మిరియాలు నూరుతున్నాయి. ఒకవైపు 2011 జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన లోకసభ సమా వేశాలలో ప్రవేశ పెట్టే బిల్లును లోకసభ సభ్యులకు చేర వేశారు. మరోవైపు 2026 జనాభా ఆధారంగా 33 శాతం మహిళా రిజర్వేషన్లు కల్పిస్తామని సదరు బిల్లులో చేర్చారు. రానున్న కాలంలో దేశంలో ఉత్తర దక్షిణాది రాష్ట్రాల మధ్య దూరం పెరగడమే కాకుండా, దేశ ఐక్యతకు ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉన్నది.

# మహిళా రిజర్వేషన్ పేరిట బీజేపీ మాయోపాయం పారలేదు

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. మహిళా రిజర్వేషన్ల పేరుతో బీజేపీ కుతంత్రాలకు పాల్పడిందని, అయితే వారి మాయోపాయం ఫలించలేదని ఆమె వ్యాఖ్యానించారు. ఇది ఎన్డీఏ అధర్మంపై ఇండియా కూటమి సాధించిన ధర్మయుద్ధ విజయమని, ప్రజాస్వామ్యం నిలబడిందని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా షర్మిల స్పందిస్తూ... "విఫలమైంది అతి గతి లేని డీలిమిటేషన్ బిల్లే తప్ప, మహిళా రిజర్వేషన్ బిల్లు కాదు. మహిళా బిల్లుకు 2023లోనే ఆమోదం లభించింది. విపక్షాలు ఎన్నడూ మహిళా రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదు. రాజ్యాంగాన్ని మార్చే కుట్రను మాత్రమే ప్రతిపక్షాలు తిప్పికొట్టాయి" అని స్పష్టం చేశారు.

మహిళల పేరుతో నీచ రాజకీయాలు చేసిన ప్రధాని నరేంద్ర మోదీకి, బీజేపీకి ఇది చెంపపెట్టు లాంటిదని ఆమె ఘాటుగా విమర్శించారు. సాధికారత పేరుతో సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీయాలనే బీజేపీ కుయుక్తులు చెల్లలేదని అన్నారు. ఇది భారతదేశ ప్రజల విజయమని, బీజేపీ రాజకీయ దురుద్దేశానికి ఇది చరమ గీతమని అభివర్ణించారు. ప్రతిపక్షాలపై బురదజల్లడం మాని, మహిళలపై చిత్తశుద్ధి ఉంటే 2023లో ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. దేశంలోని 543 లోక్‌సభ స్థానాల్లో వెంటనే 33 శాతం రిజర్వేషన్లు కల్పించి, తమ నిజాయతీని నిరూపించుకోవాలని బీజేపీకి సవాల్ విసిరారు.

# ప్రపంచ దేశాలకు ఇరాన్ శుభవార్త...

## హర్మూజ్ ను పూర్తిగా తెరిచామంటూ ప్రకటన

ఇటీవల కాలంలో చమురు, ఎల్పీజీ సంక్షోభంలో అల్లాడిపోతున్న ప్రపంచ దేశాలకు ఇరాన్ తియ్యని కబురు వినిపించింది. అంతర్జాతీయ వాణిజ్యానికి కీలకమైన హర్మూజ్ జలసంధి విషయంలో ఇరాన్ కీలక ప్రకటన చేసింది. హర్మూజ్ ను పూర్తిగా తెరిచినట్టు వెల్లడించింది. లెబనాన్‌లో అమలవుతున్న కాల్పుల విరమణ కొనసాగినంత కాలం, ఈ జలసంధి గుండా అన్ని రకాల వాణిజ్య నౌకల రాకపోకలకు అనుమతి ఇస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ విషయాన్ని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చీ శుక్రవారం అధికారికంగా వెల్లడించారు."లెబనాన్‌లో కాల్పుల విరమణ ఒప్పందానికి అనుగుణంగా, ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్ పోర్ట్స్ అండ్ మారిటైమ్ ఆర్గనైజేషన్ ఇప్పటికే ప్రకటించిన సమన్వయ మార్గంలో, మిగిలిన కాల్పుల విరమణ కాలానికి హర్మూజ్ జలసంధి గుండా అన్ని వాణిజ్య నౌకల ప్రయాణానికి మార్గం పూర్తిగా తెరిచి ఉంటుంది" అని మంత్రి తన ప్రకటనలో పేర్కొన్నారు. అంతర్జాతీయ చమురు వాణిజ్యంలో హర్మూజ్ జలసంధి అత్యంత వ్యూహాత్మకమైనది. ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ తాజా నిర్ణయం వాణిజ్య వర్గాలకు ఊరటనిస్తోంది. అయితే, నౌకలు తమ దేశ మారిటైమ్ సంస్థ నిర్దేశించిన మార్గంలోనే ప్రయాణించాలనే షరతును ఇరాన్ విధించింది. లెబనాన్‌లో శాంతియుత వాతావరణం కొనసాగేలా చూసే చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# మహిళా బిల్లుకు టీడీపీ సంపూర్ణ మద్దతు

- మొదటి పేజీ తరువాయి

జరిగిన చర్చలో ఆయన పాల్గొని, తమ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగడం అనేది కేవలం ఒక చట్టం మాత్రమే కాదని, అది కోట్లాది మంది మహిళల ఆకాంక్షలకు దక్కిన గౌరవమని ఆయన అభివర్ణించారు. ప్రధాని మోదీ నేతృత్వంలో ఈ చారిత్రాత్మక బిల్లు అమలు కాబోతుండటం అభినందనీయమన్నారు.డీలిమిటేషన్ అంశంపై కూడా టీడీపీ తన స్పష్టమైన వైఖరిని చాటింది. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న ఆందోళనలపై ఆయన క్లారిటీ ఇచ్చారు. లోక్‌సభ స్థానాల సంఖ్య పెరిగినప్పటికీ, రాష్ట్రాల మధ్య ప్రాతినిధ్య నిష్పత్తిలో మార్పు ఉండబోదని, దీనిపై ఇప్పటికే కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టత ఇచ్చారని గుర్తు చేశారు. మహిళా రిజర్వేషన్ల అమలుకు డీలిమిటేషన్ ఒక కీలక అడుగని, దీనివల్ల మహిళలతో పాటు యువతకు కూడా రాజకీయాల్లో కొత్త అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళా సాధికారత కోసం ఎన్నో ఏళ్లుగా సాగుతున్న పోరాటాలకు ఈ బిల్లుతో ఒక తార్కిక ముగింపు లభిస్తుందని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు.

# మహిళా బిల్లుతో నవశకం..

- మొదటి పేజీ తరువాయి

శక్తితో భారత్‌ను ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టవచ్చని, ఇప్పటికే వైసీపీ ఈ బిల్లుకు తన సంపూర్ణ మద్దతు ప్రకటించిందని గుర్తుచేశారు. మహిళల అభివృద్ధి కోసం సామాజిక సంస్కర్తలా ఆలోచించిన ఏకైక నాయకుడు జగన్ అని, ఆయన హయాంలో అమలైన 90 శాతం పథకాలు మహిళా సాధికారత కోసమే రూపొందించబడ్డాయని ఆమె పేర్కొన్నారు.అయితే, ఇదే సమయంలో ఏపీలోని కూటమి ప్రభుత్వంపై విడదల రజని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దిగజారిపోయిందని, మహిళలపై అత్యాచారాలు, దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. "జగనన్న హయాంలో దిశ యాప్, మహిళా పోలీస్ స్టేషన్లు, జీరో ఎఫ్ఐఆర్ వంటి వినూత్న కార్యక్రమాలతో మహిళలకు భద్రత కల్పిస్తే... నేడు చంద్రబాబు హయాంలో కేవలం 'రెడ్‌బుక్' పాలన మాత్రమే సాగుతోంది" అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో 30 వేల మంది మహిళలు అదృశ్యమయ్యారంటూ ఆరోపణలు చేసిన పవన్ కల్యాణ్, చంద్రబాబులు.. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక వారిని వెనక్కి తెచ్చారా? అని నిలదీశారు.

మహిళల పట్ల అఘాయిత్యాలకు పాల్పడుతున్న కూటమి ఎమ్మెల్యేలు, నేతలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రజని ప్రశ్నించారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు వస్తున్న తరుణంలో, క్షేత్రస్థాయిలో వారి రక్షణను గాలికి వదిలేయడం శోచనీయమన్నారు.

# రాజ్యాంగంపై దాడిని అడ్డుకున్నాం

- మొదటి పేజీ తరువాయి

బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది.ఓటింగ్‌లో బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు రాగా, వ్యతిరేకంగా 230 ఓట్లు పోలయ్యాయి. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే సభలో ఉన్న సభ్యులలో మూడింట రెండొంతుల మంది, అంటే 358 మంది సభ్యుల మద్దతు అవసరం. కానీ, ప్రభుత్వానికి 60 ఓట్లు తక్కువయ్యాయి. మహిళా రిజర్వేషన్ల అమలును భవిష్యత్తులో చేపట్టే డెలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) ప్రక్రియతో ముడిపెట్టడాన్ని విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి.ఈ ఓటమిపై లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ స్పందిస్తూ, ఇది రాజ్యాంగం సాధించిన విజయమని అభివర్ణించారు. "సవరణ బిల్లు పడిపోయింది. మహిళల పేరుతో రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయడానికి వారు రాజ్యాంగ విరుద్ధమైన ఉపాయాన్ని ఉపయోగించారు. భారతదేశం అది గమనించింది. 'ఇండియా' కూటమి దానిని ఆపింది. రాజ్యాంగానికి జై" అని ఆయన పేర్కొన్నారు. ఇది మహిళలకు సంబంధించిన బిల్లు కాదని, డీలిమిటేషన్ పేరుతో దక్షిణ, ఈశాన్య రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని తగ్గించే కుట్ర అని ఆయన ఆరోపించారు.మరోవైపు, ఓటర్లు, ఎంపీల మధ్య నిష్పత్తిలో ఉన్న అసమతుల్యతను సరిదిద్దడానికే డీలిమిటేషన్ అవసరమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వాదించారు. సవరణ బిల్లు ఓటమితో, దీనికి సంబంధించిన మరో రెండు బిల్లులను కూడా ముందుకు తీసుకెళ్లబోమని ప్రభుత్వం ప్రకటించింది.

## క్షిపణి పరీక్షల కోసం ఒకేసారి 'నోటమ్' జారీ చేసిన భారత్, పాకిస్థాన్

అరేబియా సముద్రంలో క్షిపణి విన్యాసాలు నిర్వహిస్తున్నట్లు భారత, పాకిస్థాన్ దేశాలు ఒకేసారి నోటమ్ (నోటీసెస్ టు ఎయిర్‌మెన్) జారీ చేశాయి. క్షిపణి ప్రయోగాలు చేపట్టనున్నట్లు ఇరుదేశాలు తెలిపాయి. సముద్రంపై సైనిక విన్యాసాల సమయంలో నిర్దేశించిన జోన్‌లకు పౌర విమానాలు, నౌకలు దూరంగా ఉండాలని ఆయా దేశాలు నోటమ్, మారిటైమ్ అడ్వైజరీ వంటివి జారీ చేయడం సహజమే. అయితే ఇప్పుడు రెండు దేశాలు ఒకేసారి నోటమ్ జారీ చేయడం ఆసక్తికరంగా మారింది.ఏప్రిల్ 20 తెల్లవారుజామున 3 గంటల నుంచి ఏప్రిల్ 21 మధ్యాహ్నం 3 గంటల వరకు పౌర విమానాలు, నౌకలు దూరంగా ఉండాలని పాకిస్థాన్ నోటమ్ జారీ చేసింది. 200 కిలోమీటర్ల మేర క్షిపణి విన్యాసాల జోన్‌గా పాకిస్థాన్ ప్రకటించింది.అలాగే భారత్ కూడా ఏప్రిల్ 22వ తేదీ ఉదయం 9.30 గంటల నుంచి

ఏప్రిల్ 25న రాత్రి 9.30 గంటల వరకు సుదీర్ఘ విన్యాసాలకు హెచ్చరికలు జారీ చేసింది. భారత్ 400 కిలోమీటర్ల మేర క్షిపణుల విన్యాసం కోసం జోన్‌గా ప్రకటిం చింది. ఆపరేషన్ సిందూర్ జరిగిన సంవత్సరం తర్వాత ఇరుదే శాలు ఆయుధ పరీక్షలపై ప్రకటన చేయడం గమనార్హం.

# మీకు మహిళల ఉసురు తగులుతుంది

- మొదటి పేజీ తరువాయి

వ్యక్తం చేశారు.లోక్‌సభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లుపై జరిగిన ఓటింగ్‌లో ఇది తిరస్కరణకు గురైంది. మొత్తం 528 మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనగా, బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లు పోలయ్యాయి. అయితే, రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే సభలో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం కావడంతో ఇది వీగిపోయింది. ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఓటింగ్ సమయంలో సభలోనే ఉన్నారు.ఈ పరిణామంపై అమిత్ షా ఎక్స్ వేదికగా స్పందించారు. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీలు మహిళా వ్యతిరేక వైఖరితో బిల్లును అడ్డుకున్నాయని ఆరోపించారు. డీలిమిటేషన్ విషయంలో ఉత్తర, దక్షిణ రాష్ట్రాల మధ్య తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీనివల్ల దక్షిణ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదని ఆయన స్పష్టం చేశారు.

## చెవిరెడ్డి కుటుంబం అవినీతి, అక్రమాలపై పూర్తి వివరాలు బయటపెడతా

తిరుపతి వేదికగా సాగుతున్న రాజకీయ పోరు ఇప్పుడు సరికొత్త మలుపు తిరిగింది. చంద్రగిరి వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబంపై టీడీపీ ఎమ్మెల్యే పులివర్తి నాని విరుచుకుపడ్డారు. చెవిరెడ్డి కుటుంబం చేసిన అవినీతి, అక్రమాలపై తన వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయని, వారం రోజుల్లోనే చెవిరెడ్డికి 'సినిమా చూపిస్తా' అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా తండ్రి పేరు చెప్పుకుని కోట్లు సంపాదిస్తూ, గర్వంతో ఊగిపోతున్నారంటూ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిపై మండిపడ్డారు. మోహిత్ రెడ్డి చేసేవి చిన్నపిల్లల చేష్టలని, తమ నాయకుడు నారా లోకేశ్ పేరు ఎత్తితే ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన తెగేసి చెప్పారు. లోకేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారని, ఆయన పనితీరును విమర్శించే స్థాయి మోహిత్ రెడ్డికి లేదని నాని ధ్వజమెత్తారు. వెన్నుపోటు రాజకీయాలకు చెవిరెడ్డి కుటుంబమే బ్రాండ్ అంబాసిడర్ అని పులివర్తి నాని ఎద్దేవా చేశారు. భూమన కరుణాకర్ రెడ్డి, విజయసాయి రెడ్డి, వేమిరెడ్డి వంటి నేతలనే కాకుండా, చివరకు జగన్‌ను కూడా మోసం చేసిన చరిత్ర ఆ కుటుంబానిదని విమర్శించారు. మద్యం డబ్బులు లెక్కిస్తున్న వీడియోల్లో కనిపిస్తున్న కోట్లాది రూపాయల నగదు ఎక్కడి నుంచి వచ్చిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తుడా వ్యవహారంలో జరిగిన భారీ అవినీతిపై విచారణ వేగంగా సాగుతోందని, అవినీతికి సహకరించిన ఏ అధికారిని వదిలిపెట్టేది లేదని, వారం రోజుల్లోనే సస్పెన్షన్లు మొదలవుతాయని హెచ్చరించారు. టీడీపీ కార్యకర్తలను భయపెట్టడం ఎవరి వల్ల కాదని అన్నారు. కక్షపూరిత రాజకీయాలకు తాను దూరంగా ఉన్నానని, కానీ తమపై అభాండాలు వేస్తే సహించబోనని స్పష్టం చేశారు.

# ఉప్పల్ మెట్రో రైలు స్టేషన్‌కు బాంబు బెదిరింపు

హైదరాబాద్ నగరంలోని ఉప్పల్ మెట్రో రైలు స్టేషన్‌కు బాంబు బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. మెట్రో స్టేషన్‌లో బాంబు పెట్టినట్లు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేశాడు. మెట్రో రైలు స్టేషన్ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. అప్రమత్తమైన పోలీసులు, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో అనుమానాస్పద వస్తువులు ఏవీ లభించకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. మెట్రో రైలు స్టేషన్‌లో ఎలాంటి బాంబు లభ్యం కాలేదని పోలీసులు వెల్లడించారు. ఫోన్ చేసిన నెంబర్ ఆధారంగా ఆ వ్యక్తి ఎవరో ఆరా తీసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

## యూరప్ పర్యటనకు జగన్‌కు గ్రీన్ సిగ్నల్

- మొదటి పేజీ తరువాయి

కోర్టు ఆయనకు అనుమతి మంజూరు చేసింది. అక్రమాస్తుల కేసు విచారణలో ఉన్న నేపథ్యంలో, విదేశీ ప్రయాణాలకు కోర్టు అనుమతి తప్పనిసరి కావడంతో జగన్ ఈ పిటిషన్ దాఖలు చేశారు.అయితే, ఈ విదేశీ పర్యటనకు సంబంధించి న్యాయస్థానం కొన్ని కఠినమైన షరతులను విధించింది. ప్రయాణానికి ముందే తన పూర్తి పర్యటన వివరాలు, కాంటాక్ట్ నెంబర్లు, ఈ-మెయిల్ ఐడీ, అవసరమైన ష్యూరిటీ వివరాలను సీబీఐ అధికారులకు సమర్పించాలని ఆదేశించింది. ప్రస్తుతం ఏపీలో రాజకీయ సమీకరణాలు మారుతున్న తరుణంలో, జగన్ సుమారు మూడు వారాల పాటు విదేశీ పర్యటనకు వెళుతుండటం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. కుటుంబ సభ్యులతో కలిసి వ్యక్తిగత పర్యటన ముగించుకున్నాక, మే మధ్యలో ఆయన తిరిగి రాష్ట్రానికి చేరుకోనున్నారు.

# మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులకు బ్రేక్...

- మొదటి పేజీ తరువాయి

ఈ బిల్లు, అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీని సాధించడంలో విఫలమైంది. రెండు రోజుల పాటు జరిగిన వాడీవేడి చర్చ అనంతరం జరిగిన ఓటింగ్‌లో బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లు పోలయ్యాయి. సాధారణ మెజారిటీ లభించినప్పటికీ, రాజ్యాంగ సవరణకు తప్పనిసరి అయిన ప్రత్యేక మెజారిటీని పొందలేకపోవడంతో బిల్లు ఓటమి పాలైంది. ఈ బిల్లు ద్వారా లోక్‌సభలోని ప్రస్తుత 543 స్థానాలను 850కి పెంచాలని, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పూర్తి చేశాక ఈ పెంపును అమలు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. దీనితో పాటే, ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 33 శాతం మహిళా రిజర్వేషన్లను లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

బిల్లుపై జరిగిన చర్చలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా బలంగా తమ వాదనలు వినిపించారు. ఓటర్లు, ప్రజాప్రతినిధుల మధ్య నిష్పత్తిలో ఉన్న అసమానతను సరిదిద్దాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం నియోజకవర్గాల పునర్విభజన తప్పనిసరి అని ప్రభుత్వం పేర్కొంది. మహిళా రిజర్వేషన్ల విషయంలో ప్రతిపక్షాల వైఖరిని దేశంలోని మహిళలందరూ గమనిస్తున్నారని హెచ్చరించారు. నియోజకవర్గాల పునర్విభజనను కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మకంగా అడ్డుకుంటూ వస్తోందని, ఇప్పుడు కూడా అదే పనిచేస్తోందని అమిత్ షా ఆరోపించారు.అయితే, ప్రభుత్వ వాదనను ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. మహిళా సాధికారత అనే ముసుగులో కేంద్ర ప్రభుత్వం రాజకీయ ఎత్తుగడకు పాల్పడుతోందని విమర్శించాయి. ఈ బిల్లు ఆమోదం పొందితే, జనాభా పెరుగుదల ఎక్కువగా ఉన్న ఉత్తర భారత రాష్ట్రాలకు రాజకీయంగా ప్రయోజనం చేకూరుతుందని, జనాభాను నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేశాయి. దక్షిణాది రాష్ట్రాల గొంతును అణచివేసే ప్రయత్నమే ఈ బిల్లు అని విపక్షాలు ఆరోపించాయి.

ఈ కీలక బిల్లు ఓటమి పాలవడంతో, దీనితో ముడిపడి ఉన్న నియోజకవర్గాల పునర్విభజన బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మహిళా కోటాను విస్తరించే సవరణ బిల్లులను కూడా ముందుకు తీసుకువెళ్లబోమని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. ఈ ఓటమి మోదీ ప్రభుత్వ శాసనపరమైన రికార్డులో ఒక అరుదైన వైఫల్యంగా నిలిచిపోతుంది. అదే సమయంలో, తమ వాదనకు విజయం లభించిందని ప్రతిపక్షాలు భావిస్తున్నప్పటికీ, చట్టసభల్లో అడుగుపెట్టాలని ఆశిస్తున్న మహిళలకు మాత్రం రిజర్వేషన్ల కోసం నిరీక్షణ మరింత పెరిగింది. ఈ పరిణామంతో మహిళా రిజర్వేషన్ల భవిష్యత్తు మళ్లీ అనిశ్చితిలో పడింది.

# చీడిగొంది గ్రామంలో ఐసీడీఎస్ అధికారుల పర్యటన








PEN POWER 24 NEWS పెన్ పవర్ తెలుగు దిన పత్రిక ప్రశ్నించడం మన హక్కు

## చీడిగొంది గ్రామ సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం?

- 10 ఏళ్లుగా అంగన్వాడీ కోసం ఎదురు చూపులు
- శిథిలావస్థలో పాఠశాల భవనం.. పిల్లల భద్రతపై ఆందోళన

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఏప్రిల్ 16:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దేవరాపల్లి గ్రామపంచాయతీకి చెందిన చీడిగొంది గ్రామంలో మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా కనిపిస్తోంది. గ్రామ సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు వినతులు అందజేసినా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం--- చీడిగొంది గ్రామంలో అంగన్వాడీ కేంద్రం లేకపోవడం వల్ల చిన్నారులు, గర్భిణులు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమీపంలోని లక్కవరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రానికి సుమారు 2.5 కిలోమీటర్లు నడిచి వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. రోజువారీగా అంత దూరం ప్రయాణించడం చిన్నారులకు, బాలింతలకు కష్టసాధ్యమవుతోందని వాపోతున్నారు. దాదాపు 50 కుటుంబాలు ఉన్న ఈ గ్రామంలో గత 10 ఏళ్లుగా అంగన్వాడీ కేంద్రం కోసం ఎదురు చూస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల గూడెం కొత్తవీధి మండలానికి మంజూరు చేసిన 57 కొత్త అంగన్వాడీ కేంద్రాల జాబితాలో తమ గ్రామం లేకపోవడం నిరాశ కలిగించిందన్నారు. ఈ నెల 13న పాడేరు ఐటీడీఏలో నిర్వహించిన 'మీ కోసం' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంతికి వినతిపత్రం సమర్పించి, చీడిగొంది గ్రామంలో మినీ అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేసి, టీచర్‌ను నియమించాలని కోరినట్లు గ్రామస్తుడు జి. పాపారావు తెలిపారు. అదేవిధంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థలో ఉండడం మరో ప్రధాన సమస్యగా మారింది. ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉండటంతో పిల్లలను పాఠశాలకు పంపేందుకు తల్లిదండ్రులు భయపడుతున్నారని చెప్పారు. పాఠశాలకు సంబంధించిన వంటగది నిర్మాణం సగం వరకు ఆగిపోయిందని, మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కాలేదని, కాంపౌండ్ గోడ లేకపోవడం, విద్యుత్, తాగునీటి సదుపాయాలు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. పాఠశాలలో స్వీపర్ కూడా లేకపోవడం పరిస్థితిని మరింత దయనీయంగా మారుస్తోందన్నారు.
ఈ సమస్యలన్నింటినీ ఇటీవల పాడేరు ఐటీడీఏ గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరం నాటికి అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు, పాఠశాల భవనం నిర్మాణం సహా అన్ని సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

epaper.penpower.in | 2026-04-17 | Page: 3
For more details, visit epaper.penpower.in

**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,ఏప్రిల్17** :మండలంలోని చీడిగొంది గ్రామంలో ఐసీడీఎస్ అధికారుల బృందం శుక్రవారం పర్యటించింది. గ్రామ సమస్యలపై 'చీడిగొంది సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం ?' శీర్షికన పెన్ పవర్ పత్రికలో వెలువడిన వార్తకు స్పందనగా ఈ పర్యటన జరిగింది.వార్తపై స్పందించిన జిల్లా ఐసీడీఎస్ అధికారులు గ్రామంలోని పరిస్థితులను పరిశీలించి సమస్యలను తెలుసుకోవాలని మండల అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మండల అధికారుల బృందం గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకుంది.గ్రామానికి నూతన అంగన్వాడీ కేంద్రం మంజూరు చేయాలని స్థానికులు కోరినట్లు సెక్టర్ సూపర్వైజర్ డి. మోహిని తెలిపారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. కేంద్రం మంజూరైన వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అంతవరకు గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టి హెచ్ ఆర్ ద్వారా లక్కవరం అంగన్వాడీ కేంద్రం నుండి పౌష్టికాహార సరుకులు పొందాలని ఆమె సూచించారు.

# పెన్ పవర్ ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# హైకోర్టు సీజే పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ సమీక్ష



**విశాఖపట్నం, ఏప్రిల్ 17:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ శనివారం జిల్లాకు రానున్న నేపథ్యంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ సమీక్షించారు. శుక్రవారం సాయంత్రం ఎండాడ ప్రాంతంలో సన్ ఇంటర్నే షనల్ స్కూల్ సమీపంలో నిర్మించనున్న నూ తన జ్యుడిషియల్ బిల్డింగ్ శంకుస్థాపన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్ర మం వ్యవధి, హాజరయ్యే అతిథుల సంఖ్య వంటి వివరాలను స్పష్టంగా తెలుసుకొని, వాటికి అనుగుణంగా సమగ్ర ఏర్పాట్లు చేయా లని భీమిలి ఆర్డీవోతో పాటు జీవీఎంసీ అధికా రులకు కలెక్టర్ సూచించారు. ఎక్కడా ఎలాంటి లోపాలు తలెత్తకుండా, ముఖ్య అతిథులకు అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.

కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ సమీక్షలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వాటర్ పాజిటివ్ ఆంధ్ర" పేరుతో ప్రత్యేక డ్రైవ్.

- స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి.
- మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీసం ప్రసాద్

**అరకులోయ పెన్ పవర్ 17:**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సూచనల మేరకు, జిల్లా కలెక్టర్ టి . నిశాంతి ఆదేశాల మేరకు 18-ఏప్రిల్-2026 (శనివారం) నాడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నాము. ఈసారి "వాటర్ పాజిటివ్ ఆంధ్ర" అనే ముఖ్యమైన ఇతివృత్తంతో నిర్వహించబడుతుందనీ వారి తెలిపారు.. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో అధికారులకు ఆదేశాలు జారీ చేయడమైనదనీ,

వర్షపు నీటి సంరక్షణ: వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు చేపట్టడం పాత వాటిని పునరుద్ధరించడం..జల వనరుల పరిరక్షణ.. చెరువులు కుంటలను శుభ్రపరచడం, వాటిని కాపాడటం.గ్రే వాటర్ నిర్వహణ: సోక్ పిట్స్ డ్రైనేజీ వ్యవస్థలను విస్తరించడం..నీటి పునర్వినియోగం శుద్ధి చేసిన నీటిని తిరిగి వినియోగించుకునేలా ప్రోత్సహించడం..అవగాహన కల్పించడం: నీటి సంరక్షణ ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించడం. ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని, మన గ్రామాలను "వాటర్ పాజిటివ్" గ్రామాలుగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని ఆయన ఒక పత్రిక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు...

# పద్మనాభంలో ప్రత్యేక అధికారి పర్యటన



### విద్యా సంస్థలు, అభివృద్ధి పనుల పరిశీలన

**పద్మనాభం, పెన్ పవర్, ఏప్రిల్ 17:** పద్మనాభం మండల ప్రత్యేక అధికారి కె. జ్ఞాన వేణి శుక్రవారం మండలంలో విస్తృత పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె పలు ప్రభుత్వ విద్యా సంస్థల ను, క్షేత్ర స్థాయి పనులను స్వ యంగా పరిశీలించారు. ముందుగా పాండ్రంగి పంచాయతీ పరిధిలోని కుర్రపల్లి గ్రామాన్ని సందర్శించిన ఆమె.. అక్కడి ఎం.పి.పి. పాఠ శాలను, అంగన్ వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి, రికార్డులను పరిశీ లించారు. అనంతరం ఉద్యానవన శాఖ పరిధిలో సాగవుతున్న డ్రాగన్ ఫ్రూట్ తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అలాగే, ప్రతిష్టాత్మ క "జలధార - జలహారతి" కార్యక్రమంలో భాగం గా ఏనుగులపాలెంలో ఉన్న ఇరిగేషన్ చెరువు ను ఆమె సందర్శించారు. లిమండల స్థాయి అధికారులతో సమీక్ష: క్షేత్రస్థాయి పర్యటనల అనంతరం, పద్మనాభం మండల కార్యాలయం లో అన్ని శాఖల అధికారులతో జ్ఞాన వేణి ప్ర త్యేక సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనుల ప్రగతిపై అధికారులతో చర్చించి తగు సూచనలు చేశారు.

ఈ పర్యటన మరియు సమావేశంలో పద్మనా భం మండల అభివృద్ధి అధికారి వి. నగేష్ తో పాటు, వివిధ శాఖల మండల స్థాయి అధికా రులు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ డి శ్యామల సిబ్బంది పాల్గొన్నారు.

# కరిముఖిపుట్టు జెడ్పీ పాఠశాలలో "బడి పిలుస్తుంది" కార్యక్రమం




- బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలి.
- మోడల్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే గణపతి.

**ముంఛంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 17.**మండల పరిధిలో గల కర్రి ముఖిపుట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కె గణపతి ఆధ్వర్యంలో బడి పిలుస్తుంది అనే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గణపతి మాట్లాడుతూ.. జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాలతో "బడి పిలుస్తుంది" అనే కార్యక్రమం ద్వారా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు చేర్పించేందుకు మంచి అవకాశమన్నారు. బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలని కరిముఖిపుట్టు గ్రామ పురవీధుల్లో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రుల బడిపిలుస్తుంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 2026 బి2027 విద్యా సంవత్సరానికి గాను ప్రతి తల్లిదండ్రులు కరిముఖి పుట్టు పంచాయతీ కేంద్రంలో గల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు చేర్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే వెంకటరమణ, పాఠశాల చైర్మన్ కే గణేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అసిస్టెంట్ కమీషనర్ శశికుమార్ నోటు పుస్తకాలు వితరణ

- విద్యార్థులందరూ నోటు పుస్తకాలు సద్వినియోగం చేసుకోవాలి.
- ప్రధానోపాధ్యాయులు పి .లింగన్న.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 17.**మండల పరిధిలో గల కించాయిపుట్టు పంచాయితీ, రాములు గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పిల్లలకు అవసరమైన స్టేషనరీని అల్లూరి సీతారామరాజు జిల్లా పరీక్షల నిర్వహణ విభాగం అసిస్టెంట్ కమీషనర్ రాచర్ల శశికుమార్ తన సొంత నిధులతో ఉచితంగా అందజేశారని ప్రధానోపాధ్యాయులు పి లింగన్న తెలిపారు. శు క్రవారం ప్రధానోపాధ్యాయులు లింగన్న మాట్లాడుతూ.. శశికుమార్ తన సొంత నిధులతో పుస్తకాలను విరాళంగా తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అందించడం సంతోషకరమని, మా పిల్లల తరపున ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జెస్తున్నామని ఆయన అన్నారు. ఈ పంపిణీ భోజన విరామం సమయంలో విద్యార్థులకు ఈ బుక్స్ ను పంపిణీ చేశామన్నారు. పేద పిల్లలు పట్ల శశి కుమార్ సేవలను పాఠశాల కమిటీ కొనియాడారు. నోట్సుల ను ప్రతి విద్యార్థిని విద్యార్థులుసద్వినియోగం చేసుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కనకరాజు వెంకట్ పాల్గొన్నారు.




# మలేరియా నివారణకు పిచికారి తప్పనిసరి

**మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎన్ పురుషోత్తం రాజు.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 17.**మలేరియా నివారణకు మలేరియా మందు పిచికారి తప్పనిసరి చేసుకోవాలని ఈ నేపథ్యంలోనే మండల పరిధిలోగల వనుగుమ్మ పంచాయతీ కేంద్రంలో మలేరియా స్ప్రేయింగ్ పనులు ప్రారంభించామని మలేరియా సబ్ యూనిట్ అధికారి నిక్కుల పురుషోత్తం రాజు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో అన్ని గ్రామాలలో మొదటి విడత మలేరియా స్ప్రేయింగ్ పనులు చేపడుతున్నమన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి లోపల మలేరియా పిచికారి పనులు చేయించుకుంటే మలేరియా దోమలను నివారించవచ్చని, దీంతో మలేరియా టైఫాయిడ్ జ్వరాలు అరికట్టవచ్చని ఆయన అన్నారు. అనంతరం వైస్ ఎంపీపీ సిర్గం భాగ్యవతి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు మలేరియా స్ప్రేయింగ్ పనులు ఇంటి లోపల బయట పిచికారి పనులు చేయించుకోవాలని దీంతో మలేరియా దోమల తగ్గుముఖం పడుతుందని మలేరియా జ్వరం సోకే అవకాశం చాలా తక్కువగా ఉంటుందని ఆమె గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ప్రదీప్ రాజు వైసిపి నేత జి దేవా, ఏఎన్ఎం, ఆశా కార్యకర్త, మలేరియా పిచ్చికారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ లోక్ అదాలత్ లో కేసులు రాజీకి సహకరించండి



**టెక్కలి పెన్ పవర్ ఏప్రిల్ 17 :** టెక్కలి కోర్టులో మే 9న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీకి అందరూ సహకరించాలని , రాజీ మార్గమే రాజ మార్గం అని సీనియర్ సివిల్ జడ్జి యు. మాధురి తెలిపారు. టెక్కలి కోర్టులో శుక్రవారం జాతీయ లోక్ అదాలత్ కి సంబంధించి పోలీస్ అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీకి అనుకూలమైన అన్ని సివిల్, క్రిమినల్ కేసులకు సంబంధించి వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేందుకు పోలీసులు సహకరించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో టెక్కలి, నందిగాం మెలియాపుట్టి పోలీస్ అధికారులు ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబాటు

- ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం
- ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 17 :**దక్షిణ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తూ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. జగదాంబ థియేటర్ వెనుక సూర్యాబాగ్ జోన్-4 కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా స్వీక రించి, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ముఖ్యంగా ఇళ్ల మంజూరు, రోడ్లు, డ్రైనేజీ, సామాజిక పెన్ష న్లు వంటి మౌలిక వసతుల సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. పాత నగర పరిధిలో ఉన్న ఈ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు కొనసాగుతున్నా యని పేర్కొన్నారు.త్వరలోనే కొత్త పెన్షన్లు, ఇళ్ల మంజూరు చేపట్టనున్నట్లు వెల్లడించిన ఆయన, వెంకటేశ్వర మెట్ట దేవస్థాన భూములకు సంబంధించిన సమస్యను ప్రధానంగా గుర్తించి, దీన్ని త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో పాటు ఎన్నికల తర్వాత ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటున్నామని స్పష్టం చేశారు.పెండింగ్‌లో ఉన్న పనులను వచ్చే రెండు నుంచి మూడు నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యం గా పెట్టుకున్నట్లు తెలిపారు. 35వ వార్డు పరి ధిలోని ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో వాకర్స్ వద్ద యూజర్ ఛార్జీల వసూళ్లపై వచ్చిన ఫిర్యాదును పరిశీలించి, గత విధానాన్ని కొనసాగించేలా అధికారులతో చర్చించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కా రంలో ఎటువంటి అలసత్వం వహించరాదని ఎమ్మెల్యే సూచించారు. నిరంతరం ప్రజల సమస్యలను వినడం, వాటిని పరిష్కరించడం కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన పేర్కొన్నారు.

# ఏపీటీఎఫ్ ధర్నాకి తరలిరండి

### ఏపీటీఎఫ్ నాయకులు పిలుపు



**టెక్కలి, పెన్ పవర్ ఏప్రిల్ 17 :** శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో శనివారం ఏపీటీఎఫ్ ఆద్వర్యంలో జరగనున్న ధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏపీటీఎప్ నాయులు కోరారు. కోటబొమ్మాలి మండల పరిధిలోని పలు పాఠశాలలకు శుక్రవారం వెళ్లి ఉద్యోగ సమస్యలపై చేయనున్న ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని ఉపాధ్యాయులను ఏపీటీఎఫ్ నాయకులు కోరారు. అసెస్మెంట్ బుక్లెట్ విధానం రద్దు, సీపీఎస్ రద్దు, అశాస్త్రీయమైన పరీక్ష విధానాలు, ప్రతీ పాఠశాల కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు కలిగి ఉండాలి, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి, పెండింగ్ లో గల ఆర్థిక బకాయిల విడుదల తదితర ఉపాద్యాయ విద్యారంగ సమస్యలపై ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రాల్లో ఒక్కరోజు ధర్నా కి ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మండల ఉపాధ్యాయులు, ఏపీటీఎఫ్ కార్యకర్త లు పెద్ద సంఖ్య లో హాజరు కావాలని మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు జిల్లా కౌన్సిలర్ లు చీ. నీలమోహన్ రావు, ఎస్ .మురళీధర్ జిల్లా కౌన్సిలర్ కె.నీలాచలం నాయుడు లు కోరారు.

# ఏయూ శతాబ్ది ముగింపు వేడుకలు వైభవంగా నిర్వహణకు సిద్ధం




**వీవీఐపీ హాజరు నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రత, సమన్వయంపై కలెక్టర్ దృష్టి**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 17 :** ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలను ప్రతిష్టాత్మకంగా, వైభవం గా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమగ్ర ఏర్పాట్లు చేపడుతోంది. ఏప్రిల్ 27న జరగనున్న ముగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయ డానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయా లని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారు లకు సూచించారు.శుక్రవారం ఏయూ సెనేట్ హాలులో వీసీ జి.పి. రాజశేఖర్, జాయింట్ కలె క్టర్ గొబ్బిళ్ల విద్యాధరి సమక్షంలో నిర్వహిం చిన సమీక్షా సమావేశంలో ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ భరత్ గుప్తా వర్చ్యువల్‌గా పాల్గొని పలు సూచనలు చేశారు.ముగింపు వేడుకలను ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించ నున్నారు. సుమారు 25 వేల మంది హాజరవు తారని అంచనా. మధ్యాహ్నం 4 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుంది. భారత ఉపరాష్ట్రపతి, రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్‌తో పాటు ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు.వేడుకల నిర్వహణ కోసం రెండు ప్రత్యేక కమిటీలను ఏ ర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అడ్వైజరీ కమిటీలో పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు ఉండగా, వర్కింగ్ కమిటీ జిల్లా అధికారులు, యూనివర్సిటీ సిబ్బందితో సమన్వయంగా పని చేస్తుంది.వీవీఐపీల రాకపోకలు, బస, భద్రత విషయంలో ఎటువంటి లోపాలు లేకుండా పటి ష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదే శించారు. కార్యక్రమానికి వచ్చే విద్యార్థులు, తల్లి దండ్రులు మధ్యాహ్నం 2 గంటలకే తమ స్థానా ల్లో కూర్చునేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. వీవీఐపీలు రాకముందు విద్యార్థుల కో సం ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించనున్నారు.వేదిక, గ్యాలరీలు, సీటింగ్, పార్కింగ్, ఎలక్ట్రికల్ భద్రత, వైద్య సదుపాయా లు వంటి అన్ని అంశాల్లో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. బీచ్ రోడ్, ఏయూ కన్వెన్షన్ హాల్ వద్ద ప్రత్యేక ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఆధునిక అంబులెన్సులు ఏర్పాటు చేయనున్నారు.

శతాబ్ది ఉత్సవాల ద్వారా ఆంధ్ర విశ్వవిద్యా లయం 100 ఏళ్ల ఘన చరిత్రను ప్రపంచానికి చాటిచెప్పేలా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# పాడేరు ఐటీడీఏ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ధ్వజం



- రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో పేరుకుపోతున్న ఫిర్యాదులు.. తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్
- ఎర్రబాయలు గ్రామస్తుల భూ వివాదంలో హైకోర్టు ఆదేశాలు బేఖాతర్.. కంటెంప్ట్ కేసు తప్పదని హెచ్చరిక

**పాడేరు , పెన్ పవర్, ఏప్రిల్ 17:**అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ ఫిర్యాదులు పరిష్కారం కాకుండా పేరుకుపోవడానికి తహశీల్దార్ల నిర్లక్ష్యమే కారణమని, కిందిస్థాయి సిబ్బంది దీన్ని వరంగా భావించి ఫిర్యాదులను ఫోన్ విచారణలతోనే సరిపెడుతున్నారని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంతల నాగేశ్వరరావు ధ్వజమెత్తారు.

ఆదివారం పాడేరు ఐటీడీఏలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఈ సమస్యపై వినతిపత్రం అందజేశారు.

ఎర్రబాయలు గ్రామస్తులకు ప్రాణసంకటంగా మారిన భూ వివాదం. పెదబయలు మండలం, ఇంజేరు పంచాయతీ, సరియపల్లి గ్రామంలో సుమారు 30 కుటుంబాలు కాయకష్టంపై ఆధారపడి జీవిస్తున్నాయి. సరియపల్లి గ్రామస్తులకు హామ్లెట్‌గా ఉన్న ఎర్రబాయలు గ్రామస్తులకు పూర్వం నుంచి సాగులో ఉన్న లిసర్వే నెం. 13 వీజలిభూములకు ప్రభుత్వం డి-పట్టాలు మంజూరు చేసి, సాగు హక్కుదారులుగా గుర్తిస్తూ పత్రాలు అందజేసింది.

కొండల్లో తుప్పలు తొలగించి, ఆ భూములను సాగుకు అనుకూలంగా, సారవంతంగా మార్చుకుని పంటలు వేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆ భూములను కాజేసే పన్నాగంతో కొంతమంది కావాలనే ఎర్రబాయలు గ్రామస్తులను బెదిరిస్తున్నారు. సర్వే నెం. 13 కాదు, 30 సర్వే నెంబర్ అని, అవి వనగరాయి గ్రామానికి చెందిన భూములని, తల్లాబు నారాయణ దొరకు చెందుతాయని నకిలీ పట్టాలు సృష్టించి, కోర్టు తీర్పులకు వ్యతిరేకంగా కొన్ని రిపోర్టులు తయారు చేస్తూ కాలయాపన చేస్తున్నారని వాపోయారు.

ఈ భూ వివాదం జరుగుతున్న సమయంలో ఒక ఉన్నతాధికారి కూడా అస్వస్థతకు గురైనట్లు గ్రామస్తులు చెబుతున్నారు.

హైకోర్టు ఆదేశాలు బేఖాతర్

ఈ భూ తగాదా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వరకు వెళ్లగా, సరియపల్లి రెవెన్యూ పరిధిలో ఉన్న ఎర్రబాయలు గ్రామస్తుల సాగు భూములు జల్లి కాంతమ్మ మరియు మరో నలుగురికి చెందినవని, ఆ భూములను కాంతమ్మకు అప్పగించాలని లిబ్రూ చీశీ. 13513 శీట 2022లిలో హైకోర్టు స్పష్టంగా ఆదేశించింది.

అయినప్పటికీ రెవెన్యూ శాఖ అత్యుత్సాహం ప్రదర్శిస్తూ ఎర్రబాయలు గ్రామస్తులకు ప్రాణసంకటంగా మారిందని ఆరోపించారు. లేని జిరాయితీ భూమికి నకిలీ పట్టా సృష్టించిన పెదబయలు తహశీల్దార్, ఎంఆర్ఐ, వీఆర్వో, సర్వేయర్‌లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తప్పుడు నివేదికలతో ప్రజలను ఇబ్బంది పెట్టే అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో రెవెన్యూ సిబ్బందిపై కంటెంప్ట్ ఆఫ్ కోర్టు కేసు వేయడానికి వెనుకాడబోమని పత్రికాముఖంగా హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు కొర్ర చిన్నారి, గెమ్మెల బొంజుబాబు, సోమేల బాలరాజు, జి. మాడుగుల పీసా సభ్యులు లకే రామకృష్ణ, దూసరి చిన్నారావు, కిల్లో రాజారావు, గెమ్మెల పంచాయతీ వందనపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు పేదరికం అడ్డుకాదు..

- ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల ప్రభంజనం.. ఇంటర్ ఫలితాల్లో అల్లూరి జిల్లా సత్తా
- జిల్లా విజేతలకు కలెక్టర్ నిషాంతి. టి అభినందనలు.. జ్ఞాపికలు, నిఘంటువులు బహుమతి




**పాడేరు,పెన్ పవర్, ఏప్రిల్ 17:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కేజీబీవీల్లో చదువుకుని ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లా స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ నిషాంతి. టి బుధవారం ఘనంగా సత్కరించారు. పాడేరు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు, తెలుగు-ఇంగ్లీష్ నిఘంటువులు అందజేశారు.

కలెక్టర్ కీలక వ్యాఖ్యలు:

"కఠోర శ్రమ, క్రమశిక్షణ ఉంటే అసాధ్యమేమీ లేదని మన జిల్లా విద్యార్థులు నిరూపించారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుతూ రాష్ట్ర స్థాయి పోటీని తట్టుకుని నిలబడటం గర్వకారణం. సమిష్టి కృషితోనే ఇంటర్ ఫలితాల్లో అద్భుత విజయాలు సాధించాం" అని కలెక్టర్ అన్నారు.

ర్యాంకుల పరుగులో జిల్లా దూకుడు:

గతేడాది సెకండ్ ఇయర్ ఫలితాల్లో 26 జిల్లాల్లో 20వ స్థానంలో ఉన్న అల్లూరి జిల్లా ఈ ఏడాది లి5వ ర్యాంకులికు దూసుకెళ్లింది. ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో గతంలో 14వ స్థానంలో ఉండేది. ఈ ప్రగతిని సాధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులకు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

సంకల్ప్' విజయం:

ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 100% ఉత్తీర్ణతే లక్ష్యంగా 50 రోజుల 'సంకల్ప్' ప్రత్యేక కార్యక్రమం నిర్వహించామని, కళాశాల పనివేళలను ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పొడిగించి, సాయంత్రం 4-5 గంటల వరకు స్టడీ అవర్స్ కేటాయించడం విజయానికి తోడ్పడిందని కలెక్టర్ వివరించారు.

జిల్లా విజేతలు వీరే:

ప్రభుత్వ జూనియర్ కళాశాలలు:

1. కె. శ్రీను -- సీఈసీ, అనంతగిరి
2. బి. నందిని -- బైపీసీ, హుకుంపేట
3. ఎస్.జి. జ్యోతి -- ఎంపీసీ, చింతపల్లి
4. వి. నాగేంద్ర ప్రసాద్ -- హెచ్ఈసీ, ముంచింగిపుట్టు

గిరిజన సంక్షేమ జూనియర్ కళాశాలలు:

1. ఎంపీసీ: వి. జ్యోత్స్న 964, అరకు (బాలికలు)। కిల్లో జోసెఫ్ 964, అరకు (బాలురు)
2. బైపీసీ: పూజారి చాందిని రాజేశ్వరి 980, పాడేరు (బాలికలు)
3. సీఈసీ: వి. స్వాతి 908, అరకు (బాలికలు)
4. హెచ్ఈసీ: కొర్ర అనుష 948, పాడేరు (బాలికలు)
5. ఎంఈసీ: వంతల సూరిబాబు 837, పెదబయలు (బాలురు)
6. ఒకేషనల్-ాూడు: లోచల అస్మిత 970, పాడేరు (బాలికలు)
7. ఒకేషనల్ జ+ూా: పాతూను లావణ్య 959, పాడేరు (బాలికలు)

కేజీబీవీ విద్యార్థినులు:

1. చి. అనుష -- ఎంపీసీ 904, ముంచింగిపుట్టు
2. ఎస్. హన్షిక ప్రియ -- బైపీసీ 938, పెదబయలు
3. యు. అఖిల -- ఎంపీహెచ్‌డబ్ల్యు 938, పాడేరు
4. కె. ఝాన్సీ -- ఎంఈసీ 835, చింతపల్లి

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, ఐటీడీఏ పీవో ఆదిత్య వర్మ, డీఆర్వో నీలకంఠరావు, ఇన్‌ఛార్జ్ ఆర్డీవో ఎంవీఎస్ లోకేశ్వరరావు, డీఈవో కె. రామకృష్ణారావు, సర్వశిక్ష ఏపీసీ స్వామి నాయుడు, గిరిజన సంక్షేమ డీడీ పి.బి.కె పరిమళ, ఇంటర్ బోర్డు అధికారి భీమ్ శంకర్, పలు కళాశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఆధునిక నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. డీఎస్పీ రాఘవులు..





**చీపురుపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 17:** సమాజంలో పెరుగుతున్న ఆధునిక నేరాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని చీపురుపల్లి డిఎస్పి ఎస్ రాఘవులు సూచించారు. శుక్రవారం నాడు చీపురుపల్లి వి ఆర్ కె కళ్యాణ మండపంలో మహిళల పట్ల జరుగుతున్న దాడులు, తెలుసుకోవలసిన చట్టాల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రత్యేకించి మహిళల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లల పెంపుదల విషయంలో తల్లిదండ్రులు ప్రాథమిక స్థాయి నుండి నిగా పెట్టుకోవాలని కోరారు. సెల్ఫోన్ వాడకాలతో నేటి యువత పెడదోవ ఈ విధంగా పడుతున్నారు ఈ సందర్భంగా ఆయన వివరించారు. పిన్న వయసులోనే వ్యామోహాలకు గురై నేటి యువత భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆయన వివరించారు. అవగాహన లేని వయసులో ప్రేమ పేరుతో యువత పెడ తోవ పడుతున్న సందర్భాలను డీఎస్పీ మహిళలకు వివరించారు. యువత మేజర్లమంటూ ఇల్లు విడిచి వెళ్లిపోవడాన్ని ఆయన ఖండించారు. మేజర్లుగా ఇల్లు విడిచి ప్రేమ పేరుతో యువత ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయినప్పటికీ వారికి సహకరించిన వారు కూడా నేరస్థలవుతారని ఈ సందర్భంగా డిఎస్పి రాఘవులు వివరించారు. 18 సంవత్సరాలు 21 సంవత్సరాలతో తాము మేజర్ల మంటూ తల్లిదండ్రులకు చెప్పకుండా ఇల్లు విడిచి వెళ్లిపోయిన ప్రతి యువతీ యువకుడు నేరస్తులుగా పరిమించబడతారు అని అన్నారు. ఇళ్ల నుండి పారిపోయే సమయానికి వారు మేజర్లైనప్పటికీ అప్పటి ఐదు సంవత్సరాల క్రితం వారు ప్రేమలో పడడం వలన మైనర్లు గానే చట్టం గుర్తిస్తుంది అన్నారు. చట్ట పరిధిలో ఎవరు నేరం చేసిన తప్పించుకోలేరని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రత్యేకించి మహిళలకు సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, దాడులు, అక్రమాల పట్ల ప్రతి మహిళా అప్రమత్తం కావాలని ఈ సందర్భంగా డిఎస్పి రాఘవులు కోరారు. మహిళలకు ఎటువంటి అన్యాయం జరిగిన అందుబాటులో సేవలు అందజేయుటకు పోలీసు యంత్రాంగం నిత్యం అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా మహిళా సంఘాలకు ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి సిఐ ఎన్ శంకర్రావు, తాసిల్దార్ డి ధర్మరాజు , ఐ సి డి ఎస్ పి ఓ పి నాగమణి, మహిళ ఉద్యోగులు, చీపురుపల్లి ఎస్సై ఎల్ దామోదర్ రావు, అంగన్వాడి కార్యకర్తలు, కళాశాల విద్యార్థినీలు, పలువురు మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణకు మెలుకవులు తెలుసుకోవాలి

**-అగ్నిమాపక అధికారి పీఆర్ రెడ్డి**

**టెక్కలి, పెన్ పవర్ ఏప్రిల్ 17 :** అగ్ని ప్రమాదాల నివారణకు మెలుకవులు తెలుసుకోవాలని కోటబొమ్మాలి అగ్నిమాపక ఇన్‌చార్జీ అధికారి పీఆర్. రెడ్డి అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా కోటబొమ్మాలి మండలం లోని పలు పాఠశాలలో విద్యార్థులకు శనివారం అగ్నిమాపక సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా మండే వస్తువులు దూరంగా వేయాలన్నారు. విద్యుత్, గ్యాస్ తదితర వస్తువులు ఐఎస్ఐ మార్కు ఉన్న వస్తువులు మాత్రమే కొనుగోలు చేయాలని తెలిపారు. చేయాలి. ముఖ్యంగా ఇంట్లో చిన్న పిల్లలకు అగ్గిపెట్టెలు, లైటర్లు, టపాకాయలు ,మండే పదార్థాలు అందుబాటులో ఉంచవద్దన్నారు. అలాగే ఇంట్లో నీటిని ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా మహిళలు వంట గదిలోకి వెలుతురు ఉండేటట్లు చూసుకోవాలని, గ్యాస్ లీకవుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే రెగ్యులేటర్ వాల్వు ఆపివేయాలని అన్నారు. గ్యాస్ లీకేజీ సమయంలో ఎలక్ట్రికల్ స్విచ్‌లు ఆఫ్-ఆన్ చేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది కె. రామారావు, ఆర్. క్రిష్ణరావు తదితరులు ఉన్నారు.






## నేడు కొత్తపాలెం పంచాయితీ లో స్వర్ణ ఆంధ్ర... స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం.

ఎంపీడీవో సిహెచ్ సీతామహాలక్ష్మి.



**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 17.** మండలంలోని స్వర్ణాంధ్ర... స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నేడు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సిహెచ్ సీతామహాలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ ఈ కార్యక్రమంలో ఎవరు అలసత్వం ప్రదర్శించకుండా అందరూ విధిగా హాజరు కావాలని కోరారు.

## టూ స్టాప్ బస్సులు జీకేవీధి వరకు పొడిగించాలి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఏప్రిల్ 17**: నర్సీపట్నం--చింతపల్లి మార్గంలో నడుస్తున్న ఏపీఎస్ఆర్టీసీ టూ స్టాప్ బస్సు సర్వీసులను జీకేవీధి వరకు పొడిగించాలని ఆలిండియా ఆదివాసి స్వయంపాలన రాష్ట్ర సాధన సమితి ఉపాధ్యక్షుడు మడపల సోమేష్ కుమార్ కోరారు.శుక్రవారం పాడేరు ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించిన 'మీకోసం' (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజకు ఆయన వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సోమేష్ కుమార్ మాట్లాడుతూ, నర్సీపట్నం--చింతపల్లి మార్గంలో నడిచే టూ స్టాప్ బస్సులు లోతుగెడ్డ, లంబసింగి మినహా మధ్యలో ఉన్న గ్రామాల్లో ఆగకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీంతో ప్రయాణికులు లంబసింగి లేదా లోతుగెడ్డకు చేరుకుని బస్సు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు.అదేవిధంగా, జీకేవీధి మండలంలో పనిచేస్తున్న ఉద్యోగులు నర్సీపట్నంలో నివసిస్తూ రోజూ ప్రయాణం చేయడానికి సరైన బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో చింతపల్లి వరకు వచ్చే టూ స్టాప్ బస్సులను జీకేవీధి వరకు త్రీ స్టాప్ సర్వీసులుగా నడపాలని కోరారు. అలాగే, ఆ మార్గంలో ఆర్డినరీ (పల్లె వెలుగు) బస్సులు కూడా నడపాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా, బస్టాండ్‌ల వద్ద మరుగుదొడ్లు, త్రాగునీటి సౌకర్యాలు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా అల్లూరి జిల్లా ప్రధాన బస్టాండ్‌లో ఉన్న మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయని, వాటిని సక్రమంగా నిర్వహించాలని కోరారు.మండల కేంద్రాల్లోని అన్ని బస్ స్టాప్‌ల వద్ద మరుగుదొడ్లు, త్రాగునీటి సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై స్పందించిన జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ సంబంధిత అధికారులను ఆదేశించి బస్టాండ్‌లలో మరుగుదొడ్లు, త్రాగునీటి సౌకర్యాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, టూ స్టాప్ బస్సులను జీకేవీధి వరకు పొడిగించే అంశంపై నర్సీపట్నం డిపో అధికారులకు ప్రతిపాదనలు పంపించాలని సూచించినట్లు తెలిపారు.

## పల్లా ను అభినందనలు తో ముంచెత్తిన స్టీల్ టీఎన్టీయుసీ నాయకులు



**గాజువాక :పెన్ పవర్ ,ఏప్రిల్ 17** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గా పల్లా శ్రీనువాసరావు రెండవసారి నియమితులు అయిన సందర్భంగా స్టీల్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి అధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా గాజువాక శాసనసభ్యుడు , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనువాసరావు మాటల్లాడుతూ విశాఖ ఉక్కు ను ప్రగతి పథంలో నడిపిస్తున్న ఉక్కు కార్మికులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ రానున్న రోజులో విశాఖ ఉక్కు కు మంచి భవిష్యతు ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ గాజువాక సమన్వయకర్త ప్రసాదుల శ్రీనువాసరావు ,రాష్ట్ర టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షుడు , రాష్ట్ర మినిమం వేజ్ బోర్డు డైరెక్టర్ విల్లా రామ్ మోహన్ కుమార్ , స్టీల్ టి ఎన్ టి యు సి నాయకులు అరుగుల మణికుమార్, మండవ రఘు ప్రసాద్, గంద్రెడ్డి అంజిబాబు, స్టీల్ టి ఎన్ టి యు సి నాయుకులు సీరంశెట్టి బాబోజీ, నంబారు చినదేముడు, సిరపనశెట్టి రవి, కోన సోమినాయుడు, పంచదార్ల పెంటరావు, ఎస్ వి అప్పలరాజు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు

# ఘనంగా ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగుల

## పరపతి సహకార సంఘం వజ్రోత్సవ వేడుకలు

**విశాఖ దక్షిణం,పెన్ పవర్, ఏప్రిల్ 17 :**వి ఎం ఆర్ డి ఎ చిల్డ్రన్ థియేటర్‌లో శుక్రవారం ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగుల పరపతి సహకార సంఘం వజ్రోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా సంఘం ప్రతినిధులు వారిని ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో మాట్లాడిన ఎం వి ప్రణవ్ గోపాల్, 75 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన ఈ సహకార సంఘం వేడుకల్లో పాల్గొనడం గర్వంగా ఉందన్నారు. దేశంలోనే అత్యు త్తమ కోఆపరేటివ్ సొసైటీలలో ఒకటిగా ఈ సంఘం నిలిచిందని, పెద్ద సంఖ్యలో ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులు సభ్యులుగా ఉన్న సంఘం ఇదే అని ప్రశంసించారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ఈ సంఘం చేస్తున్న సేవలు అభినందనీయమని, ఉద్యోగులతో పాటు వారి కుటుంబాలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.

ఈ సంఘాన్ని విజయవంతంగా నడిపిస్తున్న నిర్వాహకులు, ఉద్యోగుల కృషి ప్రశంసనీయం అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధా న్యత ఇస్తోందని, కొత్త బస్సులను ప్రవేశపెడుతు న్నారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణ పథకం



ద్వారా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగిందని వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో ఈడీ విజయరత్నం, డిప్యూటీ ట్రాఫిక్ ఆఫీసర్ అప్పలనాయుడు, సిటీ ట్రాఫిక్ మేనేజర్ సత్యనారాయణ, సంఘం కార్యదర్శి త్రాసు, యూనియన్ నాయకులు వై శ్రీనివాసరా వు, పాలక మండలి సభ్యులు శ్రీనివాసరాజు, ప్రసాద్, వినోద్, గోపాలప్ప, శివశంకర్, దొర, అనంత రాములు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ ఏపీఎస్ఆర్టీసీ డిపోల ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సంఘం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలను ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు వివరించారు.

## దుకాణం లో ధూపం వేయడానికి నిరాకరించిన యజమాని....



**మందస, పెన్ పవర్ : ఏప్రిల్ 17**:శ్రీకాకుళం జిల్లా మందస మండలం హరిపురం గ్రామంలో దుకాణ లో ముస్లిం యువకుడు ధూపం వేయడానికి రావడం తో యజమాని అడ్డుకున్నారు...శుక్రవారం ఉదయం ముస్లిం యువకుడు ధూపం వేయడానికి రావడం మా దేవుడు కి ధూపం వేయడానికి నీవు హిందువు అయితే బొట్టు పెట్టుకో అని అన్నారు ముస్లిం యువకుడు అంటూ ఆయన చెప్పడం తో ఐతే బొట్టు పెట్టుకొని ధూపం వేయ అంటూ ముస్లిం యువకుడు అక్కడ నుంచి బయటకు వెళ్లిపోయాడు..

## భవనా. నిర్మాణ కార్మికులు జీవిత బీమా చెల్లించుకోండి

**లేబర్ ఆఫీసర్ గంట సంతోష్ కుమార్**



**సాలూరు ఏప్రిల్ 17 పెన్ పవర్.** భవనా నిర్మాణ కార్మికులు జీవిత బీమా పథకాన్ని వినియోగించుకోవాలని లేబర్ ఆఫీసర్ గంట సంతోష్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారము కార్మికులు తమ పేర్లను లేబర్ ఆఫీస్ లో నమోదు చేసుకొని ప్రతి ఒక్కరు ఐదు సంవత్సరాలకు 110 రూపాయలు సభ్యత్వం చెల్లిస్తే వారికి ప్రభుత్వ పరంగా భీమా సౌకర్యాలు అందుతాయని తెలిపారు కార్మికుడు పిల్లలకు వివాహ సమయంలో ప్రభుత్వం వివాహ కానుక రూపంలో 20 వేల రూపాయలు అందజేస్తారని, అన్నారు. 18 సంవత్సరాలు నిండిన కార్మికుడు 60 సంవత్సరాలు వరకు ప్రతి ఒక్కరూ సభ్యత్వం చేసుకోవాలని అన్నారు లేబర్ ఆఫీసులో కార్మికుడు ఆధార్ కార్డు పూర్తి వివరాలతో సమాచారం తెలియజేస్తే వారి పేర్లను కంప్యూటర్లో పొందపరిచి ఉంచుతామని అన్నారు వారి పిల్లలు ప్రసూతి సమయంలో 20వేల రూపాయలు ఆసుపత్రికి ఖర్చులకు అందజేస్తామన్నారు. అదేవిధంగా కార్మికుడు సహజ మరణం చెందితే వారి కుటుంబానికి 60 వేల రూపాయలు చెల్లిస్తారని అన్నారు. అంత్యక్రియలకు 20 వేల రూపాయలు చెల్లిస్తారని తెలిపారు. సహాయ కమిషనర్ సువర్ణ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కార్మికుడు తమ పేర్లను లేబర్ ఆఫీసులో నమోదు చేసుకోవాలని ఈ అవకాశాన్ని సాలూరు, నియోజకవర్గ పరిధిలో నాలుగు మండలాల భవన నిర్మాణ కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లేబర్ ఆఫీసర్ గంట సంతోష్ కుమార్ తెలిపారు.

## ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఎం. రోహిత్.

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 17.** మన్యం ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారిని చింతపల్లి ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఎం. రోహిత్ ప్రత్యేకంగా దర్శించుకున్నారు. శుక్రవారం ఆయన తన సిబ్బందితో కలిసి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఆలయ అర్చకులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనకు ప్రత్యేక దర్శనం చేయిపించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ అమ్మవారి దయవలన ప్రజలందరూ ఆరోగ్యం ఐశ్వర్యాలతో తులతూగాలన్నారు. సమాజ హితవు కోసం ప్రతి ఒక్కరు ఆలోచన చేసి ఆ దిశగా పయనించాలన్నారు. అమ్మ ఆశీస్సులు అందరి యెడల మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనకు దుస్సాలుగా కప్పి, అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పసుపులేటి వినాయకరావు, పోతురాజు బాలయ్య, పెద్ది రెడ్ల బేతాళుడు, వంశి, శ్రీను, నాగేశ్వరరావు తదితర ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మన్యం జాతరలు గిరిజన సంస్కృతికి ఆనవాళ్లు.

డాక్టర్. వంపురి గంగులయ్య.





**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 17.** గిరిజన మన్యంలో నిర్వహించే గ్రామ దేవతల జాతరలు ఆదివాసీల గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తున్నాయని ఏపీ జానపద కళలు, సంస్కృతి సృజనాత్మక అకాడమీ చైర్మన్ వంపురి గంగులయ్య అన్నారు. శుక్రవారం ఆయన చింతపల్లి శ్రీ ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భాన్ని ఆయన మాట్లాడుతూ అనాదిగా వస్తున్న ఆచారాలు సాంప్రదాయాలను కాపాడుతూ గిరిజన సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గొర్లె వీర వెంకట్, సుర్ల వీరేంద్ర, వంతల సుబ్బారావు, జిడ్డిపి పోతురాజు బాలయ్య,పసుపులేటి వినాయకరావు ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి కి సారే, పసుపు కుంకుమ సమర్పించిన మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు.



**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 17.** చింతపల్లి మండల ప్రజల ఆరాధ్య దైవం శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి సారే, పసుపు కుంకుమ ను మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు కుటుంబ సభ్యులు సమర్పించారు. శుక్రవారం మాజీ మంత్రి గృహం నుండి శతకం పట్టు వరకు సారే పసుపు కుంకుమను తీసుకువెళ్లి అక్కడ నుండి అమ్మవారి ఘటాలతో ఊరేగింపుగా ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణానికి చేరుస్తారు. అమ్మవారికి పసుపు కుంకుమ సారే పెట్టడం మాజీ మంత్రి కుటుంబ సభ్యులకు గత కొన్ని సంవత్సరాలుగా వస్తున్న సాంప్రదాయ ఆచారం. స్వయంగా మాజీ మంత్రి బాలరాజు ప్రతిఏటా అమ్మవారికి సారే పసుపు కుంకుమ అందించడం ఆనవాయితీగా వస్తుంది . ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కుటుంబ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మా గ్రామాల జోలికొస్తే ఊరుకోము బూర్జ గ్రామ ప్రజలు

- హైడ్రో సర్వే కోసం వచ్చిన సెంట్రల్ బృందాన్ని అడ్డుకొని నిర్బంధించిన హైడ్రోపోరాట కమిటి నాయకులు గ్రామస్తులు.





**హుకుంపేట పెన్ పవర్ ఏప్రిల్ 17 :**అల్లూరి సీత రామరాజు జిల్లా హుకుంపేట మండలం బూర్జ పంచాయతీ లో హైడ్రా సర్వే కోసం వచ్చిన సెంట్రల్ బృందాన్ని స్థానికులు నిర్బంధించి. ఆందోళన చేశారు
స్థానిక ఎమ్మార్వో,సీఐ, ఎస్ఐ ఆందోళన కారులను ఆందోళన విరమింప ప్రయత్నం చేసినా వినిపించుకోకుండా మంత్రి సంధ్యారాణి,కలెక్టర్ ఇక్కడకు రావాలని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని రోడ్డుకి అడ్డంగాకుర్చుని పెద్ద ఎత్తున నినాదాలు చేసిన గ్రామస్తులు.చివరకు జేసి స్పందించి చరవాణి ద్వారా మాట్లాడుతూ సర్వేకు వచ్చిన బృందం మమ్మల్ని ఏరకమైన సమాచారం లేకుండా వచ్చారని వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమింప చేశారు.ఈ కార్యక్రమానికి పోరాట కమిటీ నాయకులు బి.కృష్ణం రాజు సురేష్ గ్రామస్తుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## గాంధీనగర్ రహదారి పరిస్థితిపై ఎమ్మెల్యే గణబాబు పరిశీలన





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 17 :** గ్రేటర్ విశాఖ, జీవీఎంసీ 90వ వార్డు పరిధిలోని నాడ్ జంక్షన్ నుంచి గాంధీనగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి పరిస్థితిని సమగ్రంగా అంచనా వేయడానికి ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే గణబాబు క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో రమేష్ మరియు జోనల్ కమిషనర్ హేమావతి ఆయనతో కలిసి రహదారి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ తనిఖీలో రహదారి దెబ్బతిన్న ప్రాంతాలు, డ్రైనేజీ సమస్యలు, వర్షాకాలంలో నీరు నిల్వ ఉండే సమస్యలు, ట్రాఫిక్‌కు కలిగే అంతరాయాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే గణబాబు నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ మరియు ఇంజినీరింగ్ శాఖల అధికారులు, విజయ్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు, వార్డు నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రహదారి అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నాణ్యతతో పూర్తి చేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అధికారులు కూడా ఈ సందర్భంగా రహదారి పునర్నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలను వివరించి, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. స్థానికులు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి, త్వరిత పరిష్కారం కోసం ఆశాభావం వ్యక్తం చేశారు.

## గ్రామ సంఘాల సహాయకులకు 5జీ స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీ కిమిడి కళావెంకట రావు ..






**చీపురుపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 17:**
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ నియోజకవర్గ స్థాయి గ్రామ సంఘాల సహాయకులకు ప్రభుత్వం ఇచ్చిన 5జీ స్మార్ట్ ఫోన్లను చీపురుపల్లి ఎంపీడీవో కార్యాలయంలో మాజీ మంత్రి వర్యులు, చీపురుపల్లి శాసనసభ్యులు గౌరవ శ్రీ కిమిడి కళావెంకట రావు చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది.
ఈ సందర్భంగాకళావెంకట రావు మాట్లాడుతూ..
మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా గ్రామీణ పేదల జీవనోపాధిని మెరుగుపరచడం, ఆర్థిక సాధికారత కల్పించడం మరియు పేదరికాన్ని నిర్మూలించడం లక్ష్యంగా పనిచేస్తున్న ఒక ప్రత్యేక సంస్థ సెర్ప్ అని పేర్కొన్నారు.
ఎస్ హెచ్ జి మహిళలు కు డిజిటల్ ఏంసిపి ద్వారా వారికి ఎప్పుడు అప్పుడు కావాలి, ఎంత అప్పు కావాలి, ఏ ఏ జీవనిపాధులు కోసం కావాలి అనేది ముందుగా డిజిటల్ ఏంసిపి ద్వారా ఎస్ హెచ్ జి వారీగా మీటింగ్స్ పెట్టుకొని అప్పులు మన ప్రభుత్వం ఇస్తుంది. సుమారుగా ఒక్కో సభ్యురాలికి 2 నుండి 3 లక్షలు రూపాయలు వరకు మన ప్రభుత్వం ఇస్తుంది.ఈ వివరాలు అన్నీ మొబైల్ లో నమోదు చేయడానికి ఇప్పుడు మన ప్రభుత్వం వి ఓ ఏ లకు 5జి స్మార్ట్ ఫోన్స్ ఉచితంగా పంపిణీ చేస్తుంది.
అప్పుడు గతంలో 2015 లో విఓఏ లకు టాబ్ లు ఇవ్వగా ఇప్పుడు మళ్ళీ మన ప్రభుత్వమే ఇస్తుండడం మన కూటమి ప్రభుత్వం గొప్పతనంగా చెప్పవచ్చు అని అన్నారు.
చీపురుపల్లి నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాలలో పనిచేస్తున్న 155 మంది సహాయకులకు స్మార్ట్ ఫోన్లు ఇవ్వడం జరిగింది. చీపురుపల్లి - 35, గరివిడి - 36, గుర్ల - 40, మెరకముడిదాం - 44 స్మార్ట్ ఫోన్లు అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, నాలుగు మండలాల వి ఓ ఏ లు పాల్గొనడం జరిగింది.

## అర్జీలను బుట్టదాఖలు చేస్తే సహించేది లేదు ... అధికారులకు ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు స్పష్టమైన ఆదేశాలు




**చీపురుపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 17:**చీపురుపల్లి నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా స్థానిక పార్టీ కార్యాలయంలో 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని బిఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది.
గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న మౌలిక వసతుల కొరతపై ప్రజలు పెద్ద ఎత్తున వినతులు సమర్పించారు ప్రధానంగాబి
వీధి దీపాలు వెలగకపోవడం,
పారిశుధ్య లోపం,
తాగునీటి ఇబ్బందులు,
సిసి రోడ్ల నిర్మాణం,
రెవెన్యూ సమస్యలు,
భూ ఆక్రమణలు,
ఇళ్ల స్థలాలు,
పక్కా ఇళ్ల మంజూరు,
విద్యుత్ సమస్యల పరిష్కారం కోరుతూ పలువురు అర్జీలు అందించారు.
వినతి పత్రాలను స్వీకరించిన అనంతరం ఎమ్మెల్యే కళా వెంకటరావు మాట్లాడుతూ.. ప్రజలు ఎంతో నమ్మకంతో సమస్యల పరిష్కారం కోసం మన దగ్గరకు వస్తారని, వారి అర్జీల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించగలిగే ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# పీజీఆర్ఎస్ అర్జీలను సకాలంలో పరిష్కరించాలి: కలెక్టర్ నిషాంతి. టి



- పీజీఆర్ఎస్‌కు జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరు కావాలి
- పీజీఆర్ఎస్‌కు 113, రెవెన్యూ క్లినిక్‌కు 14 అర్జీలు

**పాడేరు,పెన్ పవర్, ఏప్రిల్ 17:** సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు 113, రెవెన్యూ క్లినిక్‌కు 14 అర్జీలు వచ్చాయని జిల్లా కలెక్టర్ నిషాంతి. టి తెలిపారు. జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, ఐటీడీఏ పీవో ఆదిత్య వర్మ, ఇన్‌ఛార్జ్ డీఆర్వో నీలకంఠరావు, ఇన్‌ఛార్జ్ ఆర్డీవో లోకేశ్వరావులతో కలిసి కలెక్టర్ అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు.
కలెక్టర్ కీలక ఆదేశాలు:
1. లిసకాలంలో పరిష్కారం: పీజీఆర్ఎస్‌లో వచ్చే అర్జీలను సకాలంలో పరిష్కరించాలి. ఎంత గడువులోగా పరిష్కరిస్తారో ఫిర్యాదుదారునికి తెలియజేయాలి.
2. అధికారుల హాజరు తప్పనిసరిలి: ప్రతి శుక్రవారం జరిగే పీజీఆర్ఎస్‌కు జిల్లా అధికారి మాత్రమే హాజరుకావాలి. హాజరుకాలేకపోతే ముందస్తు అనుమతి తప్పనిసరి.
3.ఇన్‌ఛార్జ్ అధికారులలి: రెండు జిల్లాలకు ఇన్‌ఛార్జ్‌గా ఉన్న అధికారులు వారానికి మూడు రోజులు ఇక్కడ విధులు నిర్వహించాలి.
4. మండల స్థాయి గ్రీవెన్స్: ప్రతి సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పరిష్కార వేదిక నిర్వహించాలి. మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలి. లేకపోతే శాఖాపరమైన చర్యలు తప్పవు.
5.సచివాలయాల్లో పరిష్కారం : గ్రామ సచివాలయ పరిధిలో ప్రతిరోజూ ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పరిష్కరించాలి. మండలంలోనే అర్జీలు పరిష్కరిస్తే జిల్లాకు వచ్చేవారి సంఖ్య తగ్గుతుంది.
1100 కాల్ సెంటర్, వీవవనిశీయిఎ వెబ్‌సైట్:లి అర్జీదారులు కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని, అర్జీల స్థితి తెలుసుకోవడానికి 1100కు కాల్ చేయవచ్చని సూచించారు. ష్ట్రజూ://వీవవనిశీయిఎ.ఖజూ.ప్ర్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వం ×ఙ=హ ద్వారా ప్రజల అభిప్రాయాలు తీసుకుంటోందని, సంతృప్తి స్థాయిలు పెంచాలని అధికారులను ఆదేశించారు.
భూ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ:
భూ సంబంధిత ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఫిర్యాదుదారుని భూ రికార్డులు తనిఖీ చేసి ప్రభుత్వ సమాచారంతో క్రోడీకరించి పరిష్కరించాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, సమస్య పరిష్కారం కాకపోతే కారణం వివరించాలని, అత్యుత్సాహం ప్రదర్శించవద్దని హెచ్చరించారు.
అర్జీల స్వీకరణ:
ఈరోజు రెవెన్యూ, విద్యుత్, పౌర సరఫరాలు, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, పీఆర్ ఇంజనీరింగ్, ఆర్వోఎఫ్ఆర్, పెన్షన్, ఆర్అండ్‌బీ, వైద్య శాఖలకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా వచ్చాయి. హుకుంపేట, అరకు, అనంతగిరి, జి.మాడుగుల, చింతపల్లి, కొయ్యూరు, జి.కె.వీధి మండలాల్లో సీసీ రోడ్లు, కాలువలు, తాగునీరు, కమ్యూనిటీ బిల్డింగ్, కరెంట్ సౌకర్యం కల్పించాలని అర్జీదారులు కోరారు.
మానవత్వం చాటుకున్న కలెక్టర్:
ముంచింగిపుట్టు మండలం జర్జుల పంచాయతీకి చెందిన వితంతువు వి. బీమలమ్మ జీవనోపాధి కల్పించాలని కోరగా, కలెక్టర్ మానవతా దృక్పథంతో స్పందించి రూ.6 వేల జీతంతో 'క్లాప్ మిత్ర'గా నియామక పత్రం అందజేశారు.
ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ డీడీ పి.బి.కె. పరిమళ, హౌసింగ్ పీడీ పి. బాబు, గ్రౌండ్ వాటర్ డీడీ డి. శ్రీనివాసరావు, డీఏవో ఎస్.బి.ఎస్. నంద్, డీఆర్‌డీఏ పీడీ వి. మురళి, డీఎంహెచ్‌వో డా. కృష్ణమూర్తి నాయక్, నోడల్ ఆఫీసర్ పి.ఎస్. కుమార్, డీఎస్వో మోహన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నాగేశ్వరరావు, డీటీ ప్రసాద్ బాబు, డీడబ్ల్యూఓ ఝాన్సీరామ్ పడాల్, ఎల్డీఎం మాతు నాయుడు, పలువురు తహశీల్దార్లు పాల్గొన్నారు.



## స్వీయ జనగణనకార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యేకిమిడి కళావెంకట రావు



**చీపురుపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 17:** చీపురుపల్లిలో 2027 జనగణలో భాగంగా స్వీయ జన గణన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు ప్రారంభించారు.
ఈ సందర్భంగాకళావెంకట రావు మాట్లాడుతూ.
భవిష్యత్ ప్రణాళిక అవసరాలు నిమిత్తం ప్రతి 10 సంవత్సరాలు కి జరగవలిసిన జనాభా గణన కోవిడ్ -2021 కారణంగా వాయిదా అయ్యి 2027 లో జరుగుతుంది అని ఆయన తెలిపారు.
ఈ 2027లో జరగబోయే జనాభా గణన మొదటి దశలో ఇండ్ల గణన లెక్కింపు కార్యక్రమం జరుగుతుంది.
కావున నియోజకవర్గం ప్రజలందరూ ఈ స్వీయ గణన నమోదు చేసుకోవాలిఅని ప్రజలు అందరికి తెలియజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, నాలుగు మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రి నిర్మాణానికి స్థలం ఇచ్చాం.. మా కుటుంబానికి ఉపాధి కల్పించండి

- వీల్‌చైర్‌లో గ్రీవెన్స్‌కు వచ్చిన రాజారావు.. కలెక్టర్‌కు వినతి
- 'న్యాయం చేస్తాం, ఉద్యోగం-పెన్షన్ మంజూరు చేస్తాం' అని కలెక్టర్ హామీ



**పాడేరు,పెన్ పవర్, ఏప్రిల్ 17:**ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణానికి 32 సెంట్ల భూమి ఇచ్చాం. మా కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి. అనారోగ్యంతో బాధపడుతున్న నాకు పెన్షన్ మంజూరు చేయాలి" అంటూ పెదబయలు మండలం గోమంగి పంచాయతీకి చెందిన గోమంగి రాజారావు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.
వీల్‌చైర్‌లో గ్రీవెన్స్ సమావేశ మందిరానికి వచ్చిన రాజారావును గమనించిన కలెక్టర్ నిషాంతి. టి వెంటనే స్పందించి కిందికి వచ్చి సమస్య అడిగి తెలుసుకున్నారు.
20 ఏళ్ల క్రితం ఇచ్చిన హామీ.. నేటికీ నెరవేరలేదు
ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ, వైసీపీ సీనియర్ నాయకులు కొమ్మ బాలరాజు మాట్లాడుతూ.. "గత 20 సంవత్సరాల క్రితం గోమంగి ఆస్పత్రి నిర్మాణానికి 32 సెంట్ల స్థలాన్ని అప్పటి ప్రభుత్వ అధికారులు అడిగి తీసుకున్నారు. మీకు ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కానీ నేటి వరకు ఎటువంటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించలేదు. అనేకమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లాం" అని తెలిపారు.
అనారోగ్యంతో అల్లాడుతున్న కుటుంబం
"ప్రస్తుతం రాజారావు ఆరోగ్య పరిస్థితి దారుణంగా ఉంది. ఒకరి సాయం లేనిదే తన పని కూడా చేసుకోలేని స్థితిలో ఉన్నారు. ఆ కుటుంబం చాలా ఇబ్బందులు పడుతోంది. గోమంగి ఆస్పత్రిలో ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి. అనారోగ్యంతో బాధపడుతున్న రాజారావుకి పెన్షన్ మంజూరు చేయాలి" అని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.
కలెక్టర్ హామీ
వినతిని స్వీకరించిన కలెక్టర్ నిషాంతి. టి స్పందిస్తూ.. "మీ కుటుంబానికి న్యాయం చేస్తాం. ఏదో ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తాం. పెన్షన్ కూడా మంజూరు చేస్తాం" అని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కొమ్మా అనంత పద్మనాభం, కుటుంబ సభ్యులు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్ జీవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్కూల్లో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సహకారంతో కమ్యూనిటీ అవగాహన ఢ సేవల కార్యక్రమం**





**విశాఖ ఏప్రిల్ 17(పెన్ పవర్)**ఆయుర్ జీవ ఫౌండేషన్, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సహకారంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్కూల్లో పిల్లలకు కమ్యూనిటీ అవగాహన ఢ సేవల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది.

ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం పిల్లలు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించే నైపుణ్యాలపై అవగాహన కల్పించడం. ఇందులో భాగంగా (కార్డియో పల్మనరీ రీససిటేషన్), ఫస్ట్ ఎయిడ్ మరియు ఇతర ప్రాణరక్షణ పద్ధతులపై ప్రాక్టికల్ డెమోలను నిర్వహించారు.

నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందం అధ్వర్యంలో అదిరెడ్డి గారు మరియు వారి సిబ్బంది ప్రత్యక్ష శిక్షణను అందించారు. అలాగే జీవీఎంసీ నుండి ప్రశాంతి మరియు వారి సిబ్బంది కార్యక్రమ నిర్వహణలో సహకరించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్కూల్లో అని పిల్లలు ఉత్సాహంగా పాల్గొని, ప్రాక్టికల్ శిక్షణలో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పిల్లలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని అన్నారు.

ఈ కార్యక్రమాన్ని ఆయుర్ జీవ ఫౌండేషన్ స్థాపకురాలు ఎస్. సుబ్బలక్ష్మి , సభ్యులు డాక్టర్ డి. చాందిని మరియు డాక్టర్ కే .సూర్య కుమారి , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్కూల్ ప్రిన్సిపల్ అరుణ ,మరియు ఉపాధ్యాయులు ఇతర సభ్యులు, వాలంటీర్లు కలిసి విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ అరుణ మాట్లాడుతూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ప్రతి ఒక్కరికీ చాలా అవసరమని, అత్యవసర సమయంలో సరైన చర్యలు ప్రాణాలను కాపాడగలవని తెలిపారు. మేమెన్నడూ కూడా ఇలాంటి డెమోస్తో కూడిన కార్యక్రమాన్ని నిర్వహించలేదు ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించిన ఆయుర్ జీవ ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ డి .చాందిని మాట్లాడుతూ ఈరోజు ఇలాంటి కార్యక్రమం నిర్వహించిన ఆయుర్ జీవా ఫౌండేషన్ కి, ఎన్ డి ఆర్ ఎఫ్ ఆది రెడ్డి కి వారి బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మేము చదువుకున్న సమయంలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు జరగలేదు హుదూత్ తుఫాన్ వచ్చినప్పుడు ఇలాంటి సహాయ సహకారాల గురించి తెలియలేదు అప్పుడు , మీరు చాలా అదృష్టవంతులు ప్రాక్టికల్ గా ప్రమాదాలు జరిగినప్పుడు ముందస్తు జాగ్రత్తలు ప్రథమ చికిత్స ఎలా తీసుకోవాలన్న విషయాన్ని మీరు ప్రాక్టికల్ గా తెలుసుకున్నారు అని మీరే ఇంకా పదిమందిని కాపాడే లా ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఆయుర్ జీవ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సుబ్బలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యంగా ఈరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి కారణం ఏంటంటే వేసవికాలంలో స్కూల్స్ కి సెలవులు ఇవ్వడం వల్ల ప్రాంతాలకు వెళ్తూ ఉంటారు నదుల్లో ఈత కొట్టడానికి కులంలో దిగడం, ఆటలాడుకోవడం, ఆ సమయాల్లో చాలా ప్రమాదకర ప్రమాదాలకు గురవుతుంటారు ముందస్తు ఈ కార్యక్రమం పెట్టడం ద్వారా చాలామంది పిల్లలు ప్రమాదాలకు గురికాకుండా ఉండాలని ఉద్దేశంతోటి ఎన్ డి ఆర్ ఎఫ్ వారి సహాయంతో ఈ ప్రథమ చికిత్స అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని మరియు ఎండ వేడి నుంచి ఎలా రక్షించుకోవాలో వడదెబ్బకు కావలసిన అవగాహన విషయాలన్నింటినీ కూడా పిల్లలకు తెలియజేశారు. నీళ్లు ఎక్కువ తాగాలని ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచుకోవాలని ఎండలోకి వెళ్లేటప్పుడు గొడుగు లేదా క్యాప్ వాడాలని, ఎక్కువగా ఎండ తీవ్రత పెరుగుతున్నప్పుడు 12 నుంచి మూడు సమయములో బయటకు రాకుండా వడదెబ్బ నుంచి కాపాడుకోవాలని చెప్పారు. మరి ముఖ్యంగా ఓఆర్ఎస్ అందుబాటులో లేనప్పుడు లీటర్ వాటర్ లో పంచదార ఉప్పు నిమ్మరసం కలిపి ఉంచుకొని తాగుతూ ఉంటే వడదెబ్బ నుండి డీహైడ్రేషన్ నుండి రక్షించుకోగలుగుతారని చెప్పారు. బట్టలను ధరించేటప్పుడు లూజుగా ఉండే బట్టల్ని వేసుకోవాలి తెలుపు రంగు లైట్ కలర్ వస్త్రాన్ని కాటన్ వస్త్రాన్ని ధరించి ఉంచుకోవాలని చెప్పారు.

కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, జీవీఎంసీ అధికారులు మరియు పాల్గొన్న అందరికీ ఆయుర్ జీవ ఫౌండేషన్నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ కృతజ్ఞతలు తెలియజేసారు .






## గురుకుల విద్యార్థినులను అభినందించిన ఎమ్మెల్యే గణబాబు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 17 :** ఇంటర్మీడియట్ ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచిన మేఘాద్రిగెడ్డ డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకుల (బాలికల) విద్యార్థినులను ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఘనంగా సత్కరించారు. తన క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినులను పేరుపేరునా అభినందిస్తూ వారి కృషిని కొనియాడారు.

ఈ సందర్భంగా బైపీసీ విభాగంలో 979 మార్కులు సాధించిన దాసరి రుచిత, ఎంపీసీ విభాగంలో 914 మార్కులు సాధించిన బొకారా అమృతలను ప్రత్యేకంగా ప్రశంసించారు. అంతేకాకుండా, 800కు పైగా మార్కులు సాధించిన మరో 24 మంది విద్యార్థినులను సన్మానించి, వారికి అభినందనలు తెలిపారు.

గురుకుల విద్యాసంస్థల విద్యార్థినులు ఇంతటి అద్భుత ఫలితాలు సాధించడం గర్వకారణమని గణబాబు పేర్కొన్నారు. కష్టపడి చదివితే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆయన అన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థినులు ఇదే విధంగా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ విజయాల వెనుక ఉన్న కళాశాల అధ్యాపక బృందం కృషి, తల్లిదండ్రుల సహకారం ప్రశంసనీయమని పేర్కొంటూ వారికి కూడా ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విశాఖ రేంజ్‌లో మాదకద్రవ్యాలపై కఠిన చర్యలు

**"సంకల్పం, చైతన్యం, అభ్యుదయం 2.0"తో 100 రోజుల కార్యాచరణ**



**విశాఖపట్నం, పెన్ పవర్, ఏప్రిల్ 17** :మాదకద్రవ్యాల నిర్మూలనకు విశాఖపట్నం రేంజ్ పోలీసులు మరింత దూకుడు ప్రదర్శిస్తున్నారు. రేంజ్ ఐజీ గోపీనాథ్ జట్టి అధ్యక్షతన శు క్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

ఈ సమావేశంలో గంజాయి అక్రమ రవాణా, వినియోగ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ "సంకల్పం 2.0, చైతన్యం 2.0, అభ్యుదయం 2.0" పేరుతో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను ఐజీ ప్రకటించారు. మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణమే ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

ఇప్పటివరకు 18 మంది నిందితులకు సంబంధించిన 19 కేసుల్లో సుమారు రూ.11.63 కోట్ల విలువైన ఆస్తులను ఫ్రీజ్ చేసి, అటాచ్ చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా 114 మంది గంజాయి నేరస్తులపై పిట్ ఎన్డిపిఎస్ చట్టం కింద ప్రతిపాదనలు పంపగా, అందులో 32 మందిని జైలుకు పంపినట్లు తెలిపారు.

జూన్ 2024 నుండి ఏప్రిల్ 2026 వరకు 72 కేసుల్లో 129 మంది నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవడం గమనార్హం. పరారీలో ఉన్న నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సామాజిక చైతన్యం కార్యక్రమాల్లో భాగంగా ఇప్పటివరకు 27,527 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, 18 లక్షల మందికి పైగా ప్రజలకు చేరుకున్నారు. విద్యాసంస్థల్లో 7 లక్షలకు పైగా విద్యార్థులను చైతన్యపరిచారు. గ్రామాలు, పట్టణాలు, కళాశాలల్లో డ్రగ్ వ్యతిరేక కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టారు.

సాంకేతికతను వినియోగిస్తూ కేహెచ్ఓజె, నిదాన్ న్యాటగ్రిడ్ యాప్‌లతో పాటు 38 డ్రోన్లను ఉపయోగించి గంజాయి సాగు, రవాణాపై నిఘా పెంచుతున్నట్లు ఐజీ తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక దళాలతో గంజాయి పంటలను నిర్మూలించేందుకు చర్యలు కొనసాగుతున్నాయి.

100 రోజుల ప్రణాళికను ఐదు దశల్లో అమలు చేయనున్నారు. ప్రజా భాగస్వామ్యం, కఠిన ఎన్‌ఫోర్స్‌మెంట్, గ్రామీణ విస్తరణ, యువత భాగస్వామ్యం, మరియు సమగ్ర పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు. జాతీయ రహదారులు, తీరప్రాంతాల్లో నిఘా బలోపేతం చేయడంతో పాటు అక్రమ ఆర్థిక లావాదేవీలపై దర్యాప్తులు వేగవంతం చేయాలని ఆదేశించారు. మాదకద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి డీ–అడిక్షన్ సెంటర్ల ద్వారా చికిత్స అందించడం, కుటుంబాలకు కౌన్సెలింగ్ ఇవ్వడం కూడా ప్రణాళికలో భాగంగా ఉంది. యువతలో అవగాహన పెంచేందుకు కళాశాలల్లో "సంకల్ప క్లబ్బులు" ఏర్పాటు చేయనున్నారు. ఈ 100 రోజుల కార్యక్రమం ముగిసే నాటికి విశాఖపట్నం రేంజ్‌లో 1000కి పైగా డ్రగ్ ఫ్రీ గ్రామాలను రూపొందించాలనే లక్ష్యాన్ని ఐజీ ప్రకటించారు. "భయపడకుండా చట్టాన్ని అమలు చేస్తాం, బాధితులను ఆదుకుంటాం" అనే సందేశంతో మాదకద్రవ్యాలపై పోరాటాన్ని మరింత బలోపేతం చేస్తామని ఐజీ గోపీనాథ్ జట్టి పేర్కొన్నారు.

# రూరల్ మండలంలో 65 శాతం ఆస్తి పన్ను వసూలు

**లక్ష్యం రూ.32 కోట్లు కాగా, వసూలు మాత్రం 18.82 కోట్లు**



**రాజమహేంద్రవరం పెన్ పవర్ ఏప్రిల్ 17:**రాజమహేంద్రవరం రూరల్ మండలంలో ఆస్తి పన్ను వసూళ్ళ ఆర్థిక సంవత్సరం (2025 బి2026 ) మార్చి 31వ తేదీతో ముగిసినప్పటికీ నత్త నడకన సాగుతోంది. మండలంలో ఆస్తి పన్ను వసూళ్ల లక్ష్యం సుమారు రూ 32 కోట్లు కాగా, ఇప్పటివరకు వసూళ్ల అయింది రూ.18.82కోట్లు మాత్రమేనని రూరల్ ఎంపి డిఓ ఆర్మ్ స్ట్రాంగ్ తెలిపారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శుల మంచి సమాచారం అందుతుంది. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీల్లో ఆస్తి పన్ను వసూలు చేయడానికి పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖలు సమైక్యంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాయి. ఈ ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా జిల్లా పంచాయతీ శాఖ అధికారి వి శాంతామణి స్వయంగా రంగంలోకి దిగి మండలశాఖ అధికారులను, సంబంధిత పంచాయతీ కార్యదర్శిలను, సిబ్బందిని వెంటబెట్టుకొని ఆయా పంచాయతీ ల్లో బకాయి దారుల ఇళ్లకు వెళ్లి ఆస్తి పన్ను బకాయిలను వసూలు చేసే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. రాజకీయ పక్షాలకు చెందినవారు, విద్యా వ్యాపార వాణిజ్య సంస్థల నిర్వాహకులు సంవత్సరాలు తరబడి లక్షల్లో బకాయిలు పడ్డట్టు తెలుస్తుంది. వీరి వద్ద నుంచి బకాయిలను వసూలు చేయడంలో పంచాయతీ కార్యదర్శులకు, మండల అధికారులకు కష్టంగా మారిందని, జిల్లాస్థాయి అధికారులు వచ్చినప్పుడు కూడా పెద్ద బకాయిదారుల తీరు మారడం లేదని తమకు రాజకీయ పలుకుబడి ఉందని, బిల్లు లో తేడాలు ఉన్నాయని రకరకాల కారణాలతో తప్పించుకుంటున్నారని జిల్లా అధికారుల అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో 100 శాతం వసూలు చేయాలని ప్రభుత్వం, ఉన్నతాధికారుల ఒత్తిడి ని తట్టుకోలేకపోతున్నామని పలువురు పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు. రాజవోలు గ్రామంలో 80 శాతం, బొమ్మూరు గ్రామంలో 82 శాతం, హుక్కుంపేట గ్రామంలో 68 శాతం, ధవలేశ్వరం గ్రామంలో 50 పిడింగొయ్య గ్రామంలో 56 శాతం, సాటిలైట్ సిటీ గ్రామంలో 62 శాతం, కాతేరు గ్రామంలో 70 శాతం, కోలమూరు గ్రామంలో61 శాతం,తొర్రేడు గ్రామంలో 100 శాతం, వెంకటనగరం గ్రామంలో 74 శాతం అయినట్లు ఎంపీడీవో తెలిపారు.

ధవలేశ్వరం గ్రామపంచాయతీలో అత్యధికంగా సుమారు రెండున్నర కోట్ల రూపాయలు బకాయిలు రావాల్సి ఉంటుందని, ప్రధానంగా ఈ పంచాయతీలో ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమల నుంచి వసుళ్ళు కావాల్సి ఉందన్నారు. జిల్లా ఉన్నత అధికారుల సహకారంతో ప్రభుత్వ సంస్థల నుంచి పన్నులు వసూలు చేసే కార్యాచరణ ను చేపట్టామని తెలిపారు. మండలంలోని పలు పంచాయతీల్లో సుమారు 50 వేల రూపాయల పైగా బకాయిలు పడిన వారు సుమారు 500 పైబడి ఉండగా , లక్ష రూపాయలు పైబడి బకాయి ఉన్నవారు మరో 50– 60 మంది వరకు ఉన్నారని అన్నారు. మొండి బకాయిదా రులకు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆస్తుల జప్తు నోటీసులు, బకాయిలు ఉన్నట్లు ప్రజలకు బహిరంగంగా తెలిపే బ్యానర్లు ప్రదర్శిస్తున్నామని ఆయన తెలిపారు. వీరిలో విద్యాసంస్థలు, వాణిజ్య సంస్థలు, నిర్వహించేవారు రాజకీయ నేతలు ఉన్నారని తెలిపారు

## మజ్జివలసలో హైడ్రో పవర్ ప్రాజెక్టు సర్వే అడ్డగింత

- 'సర్వే ఆఫ్ ఇండియా' పేరుతో అక్రమంగా చొరబడిన వ్యక్తులు.. గ్రామస్తుల ఆగ్రహం
- అక్రమ వ్యక్తులపై విచారణ జరపాలి: మసాడా ఈశ్వరరావు డిమాండ్



**పాడేరు,పెన్ పవర్, ఏప్రిల్ 17:**అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం మజ్జివలస పరిసర ప్రాంతాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్టు సర్వే పేరుతో అక్రమంగా చొరబడిన వ్యక్తులను గ్రామస్తులు అడ్డుకున్న ఘటన ఉద్రిక్తతకు దారితీసింది. 'సర్వే ఆఫ్ ఇండియా' ప్రతినిధులమని చెప్పుకుంటూ ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా సర్వే చేస్తున్న ఐదుగురు వ్యక్తులను గ్రామస్తులు పట్టుకున్నారు.

సంఘటన స్థలానికి ఎస్టీఈఏ బృందం:

విషయం తెలుసుకున్న అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం (ఆజుూా) జిల్లా అధ్యక్షులు మసాడా ఈశ్వరరావుతక్షణమే మజ్జివలస గ్రామాన్ని సందర్శించారు. గ్రామస్తులతో మాట్లాడి వాస్తవ పరిస్థితులను తెలుసుకున్న ఆయన, అక్కడి నుంచే జిల్లా జాయింట్ కలెక్టర్ లితిరుమాని శ్రీపూజలికు ఫోన్ ద్వారా పరిస్థితిని వివరించారు.

జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు:

"గత రెండు నెలల క్రితం కలెక్టర్ గారు 'ప్రాజెక్టు సర్వే కోసం ఎవరు వచ్చినా స్థానిక యంత్రాంగానికి సమాచారం ఇవ్వాలి' అని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎటువంటి అధికారిక పత్రాలు లేకుండా గిరిజన గ్రామాల్లోకి చొరబడటం చట్టవిరుద్ధం" అని ఈశ్వరరావు జేసీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై జేసీ సానుకూలంగా స్పందిస్తూ.. అక్రమంగా సర్వేకు వచ్చిన వారిపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అధికారుల హామీతో శాంతించిన గ్రామస్తులు:లి

ఘటనా స్థలానికి చేరుకున్న హుకుంపేట తహశీల్దార్, పోలీస్ అధికారులు గ్రామస్తులతో చర్చలు జరిపారు. అక్రమంగా వచ్చిన వ్యక్తులపై విచారణ జరుపుతామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆ వ్యక్తులను పోలీసులకు అప్పగించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, గిరిజన గ్రామాల్లోకి అపరిచితులు రాకుండా గట్టి నిఘా ఉంచాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

ఈ పర్యటనలో అఖిల భారత ఉద్యోగ సంఘం జాయింట్ సెక్రటరీ కూడా ఈశ్వరరావు ప్రతినిధులు, మజ్జివలస గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# సొసైటీ డైరెక్టర్ దుర్గారావు అకాల మృతి



సంతాపం వ్యక్తం చేసిన చైర్మన్, సొసైటీ ఉద్యోగులు



**పెన్ పవర్, ఉంగుటూరు ఏప్రిల్ 17:**చేబ్రోలు విశాల సహకార సంఘం (నారాయణపురం సొసైటీ) త్రిసభ్య కమిటీ సభ్యుడు (డైరెక్టర్), సీనియర్ టీడీపీ నాయకుడు బొట్టా దుర్గారావు (63) శుక్రవారం అకాల మరణం చెందారు.

ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కడియాల రవిశంకర్, డైరెక్టర్ గౌతు బాల భాస్కర్, సీఈవో అయ్యంకి రంగనగేష్తో పాటు సొసైటీ ఉద్యోగులు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు.

సొసైటీ అభివృద్ధిలో డైరెక్టర్‌గా దుర్గారావు అందించిన సహకారం, సేవలను వారు స్మరించుకున్నారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న మహిళా రిజర్వేషన్ బిల్లు



- మోరంపూడి ఫ్లైఓవర్ సర్వీస్ రోడ్డు,
- రైల్వే స్టేషన్ అభివద్ధి పట్ల నిర్లక్ష్య ధోరణి
- మద్యం, ఇసుక, కబ్జాలతో దోచుకుంటున్న ఇవిఎం ఎమ్మెల్యే
- మీడియా సమావేశంలో మాజీ ఎంపి, మార్గాని భరత్ రామ్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్,ఏప్రిల్ 17 :**దేశంలో మహిళలకు చట్ట సభల్లో 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తు కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకురావడం చారిత్రాత్మకమని పార్లమెంట్ మాజీ సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ అన్నారు. స్థానిక సిటీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో భరత్ రామ్ మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ లో 2023 లోనే వచ్చిందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టం కానున్న దశలో మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. తమ ప్రభుత్వంలో వేలాది మంది మహిళలకు ఇళ్ల పట్టాలను అందజేశామని, ప్రభుత్వం మారడం తో ఆ పట్టాలను లబ్ధిదారులకు అందించడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం వస్తే 3 సెంట్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని రెండేళ్ళు గడిచినా ఆ ఊసే లేదన్నారు. రాజమండ్రి రైల్వే స్టేషన్ అభివద్ధికి భారత్ అమృత పథకంలో మంజూరు చేయించామని, రెండేళ్ళు గడిచినా అభివద్ధిని పట్టించుకోవడం లేదన్నారు. రైల్వే స్టేషన్ అభివద్ధికి రూ.270 కోట్లతో డిజైన్‌లు కూడా వేయించామని, ప్రధాని మోదీ వర్చ్యువల్‌గా శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. బొమ్మూరు, దివాన్ చెరువుతో సహా నాలుగు ఫ్లైఓవర్ బ్రిడ్జిలతో పాటు ఔటర్ రింగ్ రోడ్డును కూడా మంజురు చేయించామని ఈ ప్రభుత్వం వచ్చి రెండేళ్ళు గడిచినా పట్టించుకోవడం లేదన్నారు. మోరం పూడి ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఇవిఎం ఎమ్మెల్యే సర్వీసు రోడ్డు వేయించ. లేకపోయారన్నారు. ఇసుక, మద్యం, కబ్జాలతో ఇవిఎం ఎమ్మెల్యే దోచుకోవడం తప్ప అభివద్ధిపట్ల దృష్టి లేదన్నారు. కోటిలింగాల ఘాట్ వద్ద నుండి హితకారిణి చైర్మన్‌ను పెట్టి ఇసుకను దోచుకుంటున్నారని నది గర్భంలో యదేచ్ఛగా డ్రెడ్జింగ్ చేస్తున్నారని ఆరోపించారు. రెండేళ్ళుగా సర్వీస్ రోడ్డులు వేయని ఇవిఎం ఎమ్మెల్యే ప్లెక్సీలపై పేడ కొట్టాలని మండిపడ్డారు. రూరల్ , సిటీ ఎమ్మెల్యేలు , ఎంపి బాధ్యత తీసుకుని సర్వీస్‌రోడ్డులు వేయాలన్నారు. రివర్ ఫ్రంట్‌కు రూ.88 కోట్లు, ఎయిర్‌పోర్టుకు రూ.340 కోట్లు నిధులు తీసుకువచ్చిది కూడా తానేనన్నారు.

**యువతకు ఉపాధి కోసం 18న జాబ్‌మేళా ...**

నిరుదోగ్య యువతకు ఉపాది కల్పించే లక్ష్యంతో ఈనెల 18వ తేదీ శనివారం స్థానిక మార్గాని ఎస్టేట్‌లో జాబ్‌మేళా నిర్వహిస్తునట్లు మాజీ ఎంపి భరత్ రామ్ తెలిపారు. ప్రతి ఏటా జాబ్‌మేళాలు నిర్వహించడం ద్వారా కనీసం 2,3వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రయత్నిస్తామన్నారు. పార్లమెంట్ పరిధిలోని నిరుద్యోగులు హాజరయ్యి, జాబ్‌మేళాను సద్వియోగం చేసుకోవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్) వాసంశెట్టి గంగాధరరావు, నాయకులు దాసి వెంకట్రావు, పోలు విజయలక్ష్మి, మార్తి లక్ష్మి, మార్తి నాగేశ్వరరావు, తిరగటి దుర్గా, గారా చంటిబాబు, బిల్డర్ చిన్న, , నల్లా రామాంజనేయులు, ఆరే చిన్ని, రేగుళ్ళ బాల శ్రీధర్, కే అనురాధ, గౌరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30 వరకు జాతీయ ఎస్ సి కులాల ఆర్థిక రుణాలపై వడ్డీ మాఫీ కి గడువు



జిల్లా ఎస్‌సి కార్పొరేషన్ సీఈఓ జె. సత్యవతి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 17:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సోషల్ వెల్ఫేర్ విభాగం ద్వారా జారీ చేసిన ప్రకారం జాతీయ ఎస్ సి కులాల ఆర్థిక పథకాల కింద రుణాలు పొందిన లబ్ధిదారులకు వడ్డీ మాఫీ సదుపాయం కల్పించనునట్లు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఎస్‌సి కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు జె. సత్యవతి శుక్రవారం తెలిపారు.

ఈ ఉత్తర్వుల మేరకు, రుణగ్రహీతలు తమ బకాయి అసలు మొత్తాన్ని 30-04-2026 లోపు పూర్తిగా చెల్లించినట్లయితే, వారి రుణ ఖాతాల్లో 31-12-2025 వరకు నమోదైన వడ్డీ మొత్తాన్ని పూర్తిగా మాఫీ చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సదుపాయం పొందేందుకు ప్రభుత్వం నిర్దేశించిన గడువు ఏప్రిల్ 30, 2026 మాత్రమేనన్నారు . ఆ తర్వాత ఈ వడ్డీ మాఫీ అవకాశం రద్దు అవుతుందనీ తెలిపారు. తదనంతరం రుణ గ్రహీతలు అసలు మొత్తంతో పాటు వడ్డీని కూడా పూర్తిగా చెల్లించాల్సి ఉంటుందన్నారు.

తూర్పు గోదావరి జిల్లాకు చెందిన అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, గడువు తేదిలోపు తమ బకాయి అసలు మొత్తాన్ని చెల్లించి వడ్డీ మాఫీ ప్రయోజనం పొందాలని కార్యనిర్వాహక సంచాలకులు కోరారు.

# స్వీయ నమోదు చేసుకున్న రూరల్ శాసన సభ్యులు




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 17:**జనగణన-2027లో భాగంగా స్వీయ నమోదు ప్రక్రియను రాజమండ్రి రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్వయంగా నిర్వహించారు.

దేశ చరిత్రలో తొలిసారిగా సమగ్ర కుటుంబ సర్వేను ప్రజలే ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునే విధానం అందుబాటులోకి రావడం ముందడుగు అని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ కుటుంబ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, ఇది ప్రభుత్వానికి సమగ్ర ప్రణాళికలు రూపొందించడంలో ఉపయోగపడుతుందని తెలిపారు. స్వీయ నమోదు ప్రక్రియ సులభంగా, తక్కువ సమయంలో పూర్తి చేయవచ్చని చెప్పారు.

సెన్సస్-2027 స్వీయ నమోదు ప్రక్రియలో భాగంగా వెబ్‌సైట్ ఓపెన్ చేసి కొత్త యూజర్‌గా నమోదు చేసుకుని, మొబైల్ ఓ టి పి ద్వారా ధృవీకరణ పూర్తి చేసి యూజర్‌నేమ్, పాస్‌వర్డ్ సెట్ చేసుకోవాలని, అనంతరం లాగిన్ అయి కుటుంబ సభ్యుల వివరాలు, చిరునామా వివరాలు సహా అవసరమైన సమాచారాన్ని నమోదు చేసి, సమర్పించిన తరువాత లభించే రిఫరెన్స్ నంబర్‌ను భద్రపరచుకోవాలన్నారు.

క్షేత్ర స్థాయిలో ఇంటింటికి వచ్చే సిబ్బందికి ఈ వివరాలను తెలియజేయాలని సూచించారు. ఈ సర్వే లో వివరాలు తెలియ చేయడం ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకి అందచేసే ముందడుగా నిలవనుందని బుచ్చయ్య చౌదరి తెలిపారు.

ఈ కార్యక్రమంలో రూరల్ తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపిడీవో ఆర్మ్ స్ట్రాంగ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలలో కుటుంబ దత్తత కార్యక్రమం విజయవంతం




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 17:**స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం ఎం బి బి ఎస్ విద్యార్థులచే నిర్వహించిన కుటుంబ దత్తత కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.వి. శివప్రసాద్ , కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా. వి.వి. దుర్గ ప్రసాద్ లు విజయవంతంగా నిర్వహించినట్లు జి జి హెచ్ వర్గాలు శుక్రవారం తెలియ చేశారు. లాలాచెరువు పరిధిలోని చౌడేశ్వర నగర్ వాంబే కాలనీ ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్థానిక కుటుంబాలను సందర్శించి, వారి ఆరోగ్య పరిస్థితులు, జీవన విధానం, పోషకాహారం, పారిశుద్ధ్యం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

విద్యార్థులకు సమాజంతో మమేకం , ఫీల్డ్ స్థాయిలో ప్రాక్టికల్ అనుభవం , ప్రజారోగ్య సమస్యలను అర్థం చేసుకోవడం వంటి ప్రయోజనాలు కలుగుతున్నాయి. భావ వినిమయంలో మాట్లాడటం, వినడం రాయడం, బాడీ లాంగ్వేజ్ వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం కలుగుతోందని పేర్కొన్నారు.స్థానిక ప్రజలు సానుకూలంగా స్పందించి సహకరించారు. సాంకేతిక మార్గదర్శకత్వాన్ని నోడల్ ఆఫీసర్ డా. ఆర్. సురేంద్రబాబు అందించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. దీప్తి, డా. ప్రశాంత్, సీనియర్ రెసిడెంట్లు, , అద్దేపల్లి కాలనీ - నారాయణపురం అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డా. శిరీష , ఏ ఎన్ ఎం లు , ఆశా కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యాలయంలో 'ప్రజావారధి' విజ్ఞాపనలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్,ఏప్రిల్.17:**'మీ సమస్య... మా బాధ్యత' అనే నినాదంతో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న 'జనతా వారధి' కార్యక్రమాన్ని స్థానిక క్వారీ ఏరియాలోని పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ కురగంటి సతీష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజల నుండి వినుతులను స్వీకరించారు. గ్రామాల్లో మంచినీటి సమస్యలు, విద్యార్థుల ఫీజ్ రీ ఇంబర్స్ మెంట్, వికలాంగుల పింఛన్ల తదితర సమస్యలపై పలు వినపత్రాలు వచ్చాయి. అన్నదాత సుఖీభవ సక్రమంగా అందటం లేదని రైతులు ఫిర్యాదు చేశారు. ప్రతి సమస్యకు పరిష్కారం చూపే దిశగా నిరంతరం పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామన్నారు. గోదావరి జోన్. కన్వీనర్ బొమ్మల దత్తు. జనతా వారధి జిల్లా కన్వీనర్ శివరామరాజు, కో కన్వీనర్ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు, రాష్ట్ర కార్యదర్శి. అడబాల రామ కృష్ణ.పార్టీ జోనల్ కో ఇన్ఛార్జ్ పడాల హదీరం, పార్టీ జిల్లా కార్యదర్శి మీనాక్షి, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జనసేన నేత ఆకస్మిక తనిఖీ

- మెనూలో గోల్‌మాల్
- విద్యార్థుల సంఖ్యపై పొంతన లేని లెక్కలు!





**సీతానగరం, పెన్ పవర్, ఏప్రిల్ 17:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పనితీరుపై జనసేన పార్టీ మండల ఇంచార్జ్ మట్ట వెంకటేశ్వరరావు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాలలోని వసతులు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఆయన పరిశీలించగా విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయి.ఈ తనిఖీలో భాగంగా వెంకటేశ్వరరావు అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించగా, విధుల్లో ఉన్న ఉపాధ్యాయులు కనీసం హాజరైన విద్యార్థుల పేర్లను కూడా నమోదు చేయలేని స్థితిలో ఉండటంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అసలు కళాశాలలో విద్యార్థులు ఉన్నారా లేదా అనే అనుమానం కలుగుతోందని మండిపడ్డారు. అనంతరం మధ్యాహ్న భోజనం గురించి ఆరా తీయగా, 15 మంది విద్యార్థులు వచ్చినట్లు సిబ్బంది తెలిపారు. నేటి మెనూ ప్రకారం 'పప్పు - వేపిన కోడిగుడ్డు' అందించాల్సి ఉండగా, అక్కడ కేవలం 7 గుడ్లు మాత్రమే ఉండటం గమనార్హం. 15 మంది విద్యార్థులకు 7 గుడ్లు ఎలా సరిపోతాయని, మిగిలిన గుడ్లు ఏమయ్యాయని సిబ్బందిని నిలదీశారు. కళాశాలలో విద్యార్థులకు కనీసం త్రాగునీరు కూడా అందించలేని దౌర్భాగ్య స్థితి నెలకొందని వెంకటేశ్వరరావు విమర్శించారు. ప్రభుత్వ నిధులు ఏమవుతున్నాయని, విద్యార్థుల సౌకర్యాల పట్ల ఉపాధ్యాయులు, సిబ్బంది ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి కళాశాలలోని అక్రమాలపై విచారణ జరిపి, విద్యార్థులకు నాణ్యమైన వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

# ఇంటర్మీడియట్ తరగతుల కోసం 9 గదులు కేటాయిస్తాం..





**పెన్ పవర్ ఉంగుటూరు, ఏప్రిల్ 17:**నారాయణపురం మహాత్మాగాంధీ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం శిధిలావస్థలో ఉండటంతో, తరగతుల నిర్వహణకు అరవింద ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 9 తరగతి గదులను తాత్కాలికంగా కేటాయించేందుకు ఎమ్మెల్యే ధర్మరాజు సమక్షంలో ఉభయ కళాశాలల ప్రిన్సిపాల్స్ అంగీకరించారు.

1969లో మాజీ మంత్రి, విద్యాదాత స్వర్గీయ చింతలపాటి మూర్తిరాజు నిర్మించిన జూనియర్ కళాశాల భవనం ప్రస్తుతం పూర్తిగా జీర్ణావస్థకు చేరింది. ఈ భవనాన్ని తొలగించి కొత్త భవనాలు నిర్మించేందుకు ఇంటర్మీడియట్ బోర్డు నిధుల నుంచి ఖర్చు చేసేందుకు అనుమతులు కూడా వచ్చినట్లు సమాచారం. అయితే పాత భవనాన్ని తొలగించేందుకు సంబంధిత శాఖల ప్రొసీజర్ ఇంకా పూర్తవాల్సి ఉంది.

తరగతి గదుల కొరత కారణంగా ఇప్పటి వరకు షిఫ్ట్ విధానంలో ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహిస్తున్నారు. పూర్తిస్థాయిలో తరగతులు నిర్వహించేందుకు డిగ్రీ కళాశాల భవనంలో గదులు కేటాయించాలని జూనియర్ కళాశాల అధ్యాపకులు ఎప్పటి నుంచో అభ్యర్థిస్తున్నారు.

ఈ నేపథ్యంలో శుక్రవారం ఎమ్మెల్యే ధర్మరాజు కళాశాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. వీఎం ఉషా స్కీమ్ ద్వారా డిగ్రీ కళాశాలలో రూ.5 కోట్లతో అదనపు తరగతి గదులు నిర్మించడంతో ప్రస్తుతం డిగ్రీ కళాశాలకు గదుల కొరత లేకపోవడంతో, జూనియర్ కళాశాలకు 9 గదులు తాత్కాలికంగా కేటాయించేందుకు నిర్ణయం తీసుకున్నారు.

# జాబ్ మేళాలో 107 మందికి ఉద్యోగాలు




**జీలుగుమిల్లి ,పెన్ పవర్ ,ఏప్రిల్ 17;** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. శుక్రవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా ను ఆయన ప్రారంభించారు. ఈ జాబ్ మేళాలో 205 మంది అభ్యర్థులు పాల్గొనగా వివిధ ప్రైవేట్ సంస్థల నిర్వహించిన ఇంటర్వ్యూలలో 107 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి యువకుడు తన ప్రతిభను మెరుగుపరుచుకొని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com